సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 312 పేజీలు: 6 ఆదివారం 30 -3-2025 వెల: 5/రూ -

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606




పాఠకులకు పాత్రికేయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రిపోర్టర్లకు ఉగాది శుభాకాంక్షలు.



# వక్ఫ్ బోర్డు నిర్ణయాలపై సవాల్

**ఏ నిర్ణయంపై అయినా కోర్టుకు వెళ్లేలా బిల్లులో కీలక మార్పులు**

**బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు: అమిత్ షా**

న్యూఢిల్లీ, మార్చి 29: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 4తో ముగియనున్న నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వక్ఫ్ బిల్లుపై కీలక ప్రకటన చేశారు. ప్రస్తుత సెషన్‌లోనే వక్ఫ్ (సవరణ) బిల్లును ప్రవేశపెడుతామని స్పష్టం చేశారు. టైమ్స్ నౌ సమ్మిట్-2025లో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చేసిన చట్టానికి భిన్నంగా.. వక్ఫ్ బోర్డు నిర్ణయాలను కూడా కోర్టుల్లో సవాల్ చేసే విధంగా

- మిగతా 2వ పేజీలో

# సంక్షేమానికి మారుపేరు టీడీపీ




- రాజకీయ కక్షలకు నేను దూరం
- తప్పు చేసిన వారి తాట తీస్తా
- టీడీపీ ప్రాంతీయ పార్టీ కాదు
- జాతీయభావాలున్న దేశభక్తి పార్టీ
- పార్టీకి వారసులం.. పెత్తందారులం కాదు
- కార్యకర్తల త్యాగం గుర్తుపెట్టుకుంటా
- రాష్ట్రంలో సంపద పెంపుపై దృష్టి పెట్టాం
- టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో చంద్రబాబు వ్యాఖ్యలు

అమరావతి, టీడీపీ స్థాపనకు ముందు రాజకీయాలంటే పెత్తందారీ వ్యవస్థ అన్నట్టు నడిచేవని, అప్పటి వరకూ పాలనకే ప్రభుత్వాలు పరిమితం కాగా, ఎన్టీఆర్ వచ్చాక సంక్షేమానికి శ్రీకారం చుట్టారని ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశానికి సంక్షేమ పథకాలను పరిచయం చేసిందే టీడీపీయేనన్నారు. తెలుగువారు ఉన్నంత వరకూ పార్టీ ఉంటుందని తెలిపారు. టీడీపీ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు చంద్రబాబు ఘన నివాళులు అర్పించారు. అనంతరం జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలూ అందరం పార్టీకి వారసులమేగానీ పెత్తందారులం కాదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. "ఎవరైనా చరిత్ర రాస్తే టీడీపీ ఆవిర్భావానికి ముందు తర్వాత

- మిగతా 2వ పేజీలో



# కొడంగల్ ప్రజలు పాలించే శక్తిని ఇచ్చారు...!

- కొడంగల్ ముస్లింలకు ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీఎం...!
- కుర్చీ పోయి దు:ఖంలో ఉన్న వాళ్లను పట్టించుకోవద్దు...!
- ముస్లింలకు ఎక్కువ అవకాశాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే...!
- కొడంగల్ ఇఫ్తార్ విందులో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి...!

వికారాబాద్ : కొడంగల్ ప్రజలు నాకు పాలించే శక్తిని ఇచ్చారని అన్నారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయి దు:ఖం ఉండొచ్చు..అలాంటి వాళ్లను పట్టించుకోవద్దని కొడంగల్ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.శనివారం వికారాబాద్ జిల్లా కొడంగల్ లో పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.ముస్లింలకు

- మిగతా 2వ పేజీలో

# హిమాచల్‌ప్రదేశ్‌లో 2 హైడల్ ప్రాజెక్టులు

**520 మెగావాట్ల ప్రాజెక్టుల ఏర్పాటు**


**40ఏళ్ల పాటు హిమాచల్‌కు 12-40% ఉచిత విద్యుత్**

**ఆ తర్వాత హిమాచల్‌కు యాజమాన్యపు హక్కులు**

**హిమాచల్, తెలంగాణ ప్రభుత్వాల మధ్య ఒప్పందం**

హైదరాబాద్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): హిమాచల్‌ప్రదేశ్‌లో రెండు చోట్ల 520 మెగావాట్ల జల విద్యుత్ కేంద్రాలను తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్‌కో నిర్మించనుంది. నామినేషన్ విధానంలో ఈ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనుంది. విద్యుత్ కేంద్రాల నిర్మాణానికి 100% మూలధన పెట్టుబడులను జెన్‌కో భరించనుంది. శనివారం హిమాచల్‌ప్రదేశ్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో రెండు రాష్ట్రాల అధికారులు ఈ మేరకు పరస్పర అవగాహన ఒప్పందం(ఎంవోయూ)పై సంతకాలు చేశారు.





# భూకంప మృతులు 1600 పైనే

**మయన్మార్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు**

**మృతుల సంఖ్య పది వేలు ఉండొచ్చని అంచనా!**

**మళ్లీ స్వల్ప ప్రకంపనలు.. బాసటగా నిలిచిన దేశాలు**

నేపిదా(మయన్మార్), మార్చి 29: మయన్మార్‌లో సంభవించిన శక్తిమంతమైన భూకంపం.. తదనంతర ప్రకంపనలతో మరణాల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. శనివారం రాత్రి కడపటి వార్తలందేసరికి 1,664 మంది మృతిచెందారని.. 3,408 మంది గాయపడ్డారని, పలువురు గల్లంతయ్యారని అధికారులు వెల్లడించారు. అయితే.. కొండ ప్రాంతాలు, రెబల్స్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మరణాలను అధికారులు పరిగణనలోకి తీసుకోలేదని తెలుస్తోంది. అమెరికాకు చెందిన జియోలాజికల్ సర్వే(యూఎస్‌జీఎస్) మృతుల సంఖ్య ఏకంగా 10 వేలకు పైనే ఉంటుందని అంచనా వేసింది. మయన్మార్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో భూకంప ప్రభావం కనిపించింది. భూకంప తీవ్రతకు నేపిదాలోని

- మిగతా 2వ పేజీలో

# నేతల చుట్టూ కాదు, ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు

**ఇదే నా స్టైల్.. రెడ్‌బుక్ పేరు చెబితే కొందరికి గుండెపోటు**

**టీడీపీ జెండా పీకేస్తామన్నవారే అడ్రస్ లేరు: లోకేశ్**



2లో

## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

- 17 మంది మావోయిస్టుల మృతి
- సుకుమా జిల్లాలోని అడవుల్లో ఘటన
- మృతుల్లో 11 మంది మహిళలు
- గాయపడ్డ నలుగురు డీఆర్జీ జవాన్లు
- మావోయిస్టులు లొంగిపోవాలి: అమిత్ షా
- 15 మంది మావోయిస్టుల లొంగుబాటు

# భూకంప మృతులు 1600 పైనే

(మొదటి పేజీ తరువాయి)

చనిపోయారు. సహాయక చర్యలకు ఆటంకాలేర్పడి ఆలస్యం అవుతుండటంతో మరణాల సంఖ్య బాగా పెరిగే ప్రమాదముందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మయన్మార్‌కు భారత్ సహా.. పలు దేశాలు సహాయక సామగ్రిని తరలించాయి. సహాయక చర్యలకు భారత్ 80 మంది ఎన్‌డీఆర్ఎఫ్ బృందం, 118 మందితో వైద్య బృందాన్ని పంపింది. భూకంపంతో ఒక్క మండలే నగరంలోనే 700 మందికి పైగా మృతిచెందారని, ఇతర నగరాల్లో కలుపుకొని ఆ సంఖ్య 1,002గా ఉందని మయన్మార్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే.. కొండప్రాంతాలు, అటవీ ప్రాంతాల్లో మరణాలను ఇంకా అంచనా వేయలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ ప్రాంతాల్లో సహాయక చర్యలు ప్రారంభం కాకపోవడంతో బాధితుల హాహాకారాలు మిన్నంటుతున్నాయి. ఒక్క సికాయ్ పట్టణంలోనే 200 మందికిపైగా మృతదేహాలను కనుగొన్నామని, పర్వత ప్రాంతం కావడంతో ఇంకా సహాయకచర్యలు అందడం లేదని స్థానికులు చెబుతున్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకుపోయారని పేర్కొన్నారు. భూకంపం సంభవించినప్పుడు ప్రీస్కూళ్లు, కాన్వెంట్లు, మఠాలు, శరణార్థి శిబిరాల్లో వందల మంది ఉన్నట్లు చెప్పారు. ఇక్కడికి సమీపంలో రెబల్స్ ఆధీనంలో ఉన్న గ్రామంలోనూ 18 మరణాలు సంభవించాయి. వంతిన్ ప్రాంతంలో ఓ బౌద్ధారామం కుప్పకూలడంతో ఇద్దరు బౌద్ధ సన్యాసులు సహా.. 36 మంది మృతిచెందారు. టౌంగూ వెహ్లువన్‌లోనూ బౌద్ధమఠం కుప్పకూలడంతో ఐదుగురు చిన్నారులు(శరణార్థుల పిల్లలు), ఒక బౌద్ధ భిక్షువు మృతిచెందారు. ఇక్కడ సహాయక చర్యలు చేపట్టిన అధికారులు.. శిథిలాల కింద నుంచి మరో ముగ్గురిని కాపాడి, స్థానిక ఆస్పత్రికి తరలించారు. టోంగ్యు టౌన్‌షిప్‌లో ఓ మసీదు కూలడంతో ఐదుగురు చిన్నారులు మృతిచెందారని స్థానికులు తెలిపారు. సిచువాన్, మాంటలే, మాగుయి, షెండాంగ్, పెయిచు, యాంగూన్‌లలో ప్రభుత్వం ఎమర్జెన్సీని ప్రకటించింది.



### 30 గంటలకు పైగా పోరాటం

మాండలేలోని న్యూమార్కెట్ వద్ద ఓ ఏడంతస్తుల పాఠశాల భవనం కుప్పకూలిపోయింది. ఏడో అంతస్తులోని వసతిగృహంలో ఉన్న విద్యార్థులు 30 గంటల పాటు మృత్యువుతో పోరాటం చేశారు. ఇక్కడ ఓ ఉపాధ్యాయుడు సహా.. ఐదుగురు మృతిచెందగా.. మిగతావారిని సురక్షితంగా కాపాడినట్లు సహాయక బృందాలు వెల్లడించాయి. కచ్చిన్‌లోని మరో ప్రాథమిక పాఠశాలలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ పాఠశాల భవనం కూలడంతో 24 మంది మరణించగా.. 50 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. సాయం కోసం హాహాకారాలు చేశారు. శనివారం సాయంత్రం వీరిని సురక్షితంగా వెలికి తీశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఆస్పత్రులు భూకంప బాధితులతో నిండిపోతున్నాయి. వేల మంది క్షతగాత్రులకు రక్తం అవసరమవుతోందని మయన్మార్ ఆరోగ్య శాఖ తెలిపింది. రక్తదాతలు వెంటనే ముందుకు రావాలని పిలుపునిచ్చింది. దాదాపు అన్ని ఆస్పత్రుల్లోనూ రక్తం కొరత ఉన్నట్లు పేర్కొంది. భూకంపం ధాటికి దేశంలోని పలు జైళ్లు దెబ్బతిన్నాయి. భూకంప కేంద్రానికి సమీపంలో ఉన్న మాండలే జైలు, ఓబో జైలులో పలు భవనాలు కుప్పకూలిపోయాయి. అక్కడి ఖైదీల పరిస్థితి ఏమిటనేదానిపై సమాచారం లేదు.

### 40కి పైగా వారసత్వ కట్టడాలు ధ్వంసం

తాజా భూకంపం, తదనంతర ప్రకంపనల కారణంగా మయన్మార్‌లోని 40కి పైగా వారసత్వ కట్టడాలు పాక్షికంగా/పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటిల్లో.. 2019లో యునెస్కో గుర్తించిన బగాన్, 2014లో గుర్తించిన 'ప్యూ' పాక్షికంగా దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. వీటితోపాటు.. మాండలే, ఉంగ్వా, అమర్పురా, పగోడా, షామ్ ప్రావిన్సుల్లోని వారసత్వ కట్టడాలు, శతాబ్దాల క్రితం నాటి బౌద్ధారామాలు, మసీదులు దెబ్బతిన్నట్లు సెంటర్ ఫర్ హెరిటేజ్ తన మధ్యంతర నివేదికలో ప్రకటించింది. భూకంపంతో మయన్మార్‌లో నిత్యావసరాల ధరలకు రెక్కలొచ్చాయి. కరెంటు కొరత నేపథ్యంలో కొవ్వొత్తులకు డిమాండ్ పెరిగింది. దీంతో.. రూ.250గా ఉండాల్సిన 10 కొవ్వొత్తుల ప్యాకెట్ ధర రూ.450కి పెరిగింది. ఆహార పదార్థాల ధరలు కూడా రెట్టింపయ్యాయి. విద్యుత్తు కొరత కారణంగా.. రోజుకు నాలుగు గంటలు మాత్రమే సరఫరా చేయనున్నట్లు యాంగూన్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ ప్రకటించింది.

### ప్రధాని మోదీ సంతాపం..

మయన్మార్ విపత్తుపై ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. మృతులకు సంతాపం తెలిపారు. భూకంప బాధిత దేశాలు మయన్మార్, థాయ్‌లాండ్‌కు 5 మిలియన్ డాలర్ల మేర ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ఐక్యరాజ్య సమితి(ఐరాస) సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ప్రకటించారు. సహాయక చర్యలకు అనుభవజ్ఞులైన ఎమర్జెన్సీ రిలీఫ్ అధికారులతో కలిసి పనిచేస్తామన్నారు. కాగా, మానవతాసాయాన్ని అందించాల్సిన ప్రస్తుత పరిస్థితుల్లో రెబల్స్(పీపుల్స్ డిఫెన్స్ ఆర్మీ) స్థావరాలపై కాల్పులకు విరామం ఇస్తున్నట్లు మయన్మార్ సైనిక ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిర్ణయం సోమవారం నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది.

# సంక్షేమానికి మారుపేరు టీడీపీ

(మొదటి పేజీ తరువాయి)

అని రాయాల్సిందే. భావితరాల భవిష్యత్తు గురించి ఆలోచించి వారికి అండగా నిలిచిన పార్టీ ఇది. టీడీపీ వచ్చాకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలకు రాజకీయ అధికారం వచ్చింది. "టీడీపీ ప్రాంతీయ పార్టీ మాత్రమే కాదు, జాతీయభావాలు ఉండే దేశభక్తి కలిగిన పార్టీ. నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యక్తి ఎన్టీఆర్. మనం యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు చేశాం. ఎన్టీయే 1, ఎన్డీయే 2, అలాగే ప్రస్తుతం కేంద్రంలో టీడీపీదే కీలకపాత్ర. దేశంలో మరే పార్టీకీ దక్కని విధంగా పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేశాం. టీడీపీ ముందుచూపుతోనే సంపద సృష్టి సాధ్యమైంది. ఆనాడు టీడీపీ ప్రారంభించిన పనుల వల్ల దేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా ఈనాడు తెలంగాణ నిలిచింది." "దగాపడిన రాష్ట్రాన్ని నిలబెట్టి, ఏపీని పునర్నిర్మించాలని టీడీపీ, బీజేపీ, జనసేన కలిశాయి. మనపై ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అప్పులు చేసి సంక్షేమం ఇస్తే కొన్నాళ్లకు ఆగిపోతాయి. అందుకే సంపద పెంపుపై దృష్టి పెట్టాం.



ఓవైపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూనే రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నాం. గత పాలకులు రూ.9.94 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారు. అభివృద్ధి ఆగిపోయే పరిస్థితి వచ్చింది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. రూ.200 పింఛన్‌ను రూ.2వేలకు పెంచాం. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఏడాదికి రూ.250 చొప్పున రూ.1000 పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకుంది. మనం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3వేలు నుంచి రూ.నాలుగు వేలు చేశాం. దివ్యాంగుల పింఛను రూ.ఆరువేలకు పెంచాం. పింఛన్లకు ఏడాదికి రూ.33 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. అన్నా క్యాంటీన్లు పెట్టాం. దీపం-2 కింద ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఏప్రిల్, మే నెలలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందం అందిస్తాం. మత్స్యకారులకు రూ.20వేలు ఆర్థికసాయం చేస్తాం. గత ఐదేళ్లలో నిలిపేసిన అమరావతి, పోలవరం పనులు తిరిగి ప్రారంభిస్తాం. పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ఎంతో మంది రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారు." అని చంద్రబాబు తెలిపారు. "తెలుగుదేశం కార్యకర్తలు నాకు ప్రాణసమానం. ఇన్నేళ్ల ప్రయాణంలో కార్యకర్తల అండదండలతోనే ఎన్నో సవాళ్లు అధిగమించాం. పార్టీయే ప్రాణంగా బతికే పసుపు సైనికులందరికీ మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నాను. కార్యకర్తల బాధలు చూసి నిద్రపోని రోజులు ఉన్నాయి. కార్యకర్తల త్యాగాలు చూశాను.

# వక్ఫ్ బోర్డు నిర్ణయాలపై సవాల్

(మొదటి పేజీ తరువాయి)

చట్టాన్ని రూపొందిస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 2013లో పార్లమెంట్‌లో సమగ్ర చర్చ చేపట్టకుండా వక్ఫ్ బిల్లును పాస్ చేయించుకుందని విమర్శించారు. బిల్లులోని చాలా నిబంధనలు రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా లేనప్పటికీ, కాంగ్రెస్ పార్టీ తన బుజ్జగింపు, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈ విధంగా చేసిందని అన్నారు. ఏ చట్టమూ రాజ్యాంగం కంటే ఎక్కువేమీ కాదని అమిత్‌షా స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు ప్రస్తుత స్థితిని ప్రశ్నిస్తూ.. "వక్ఫ్ బోర్డు గనుక ఒక నిర్ణయం తీసుకుంటే, దాన్ని దేశంలోని కోర్టుల్లో సవాల్ చేసేందుకు అవకాశం లేదు. భారత్ వంటి దేశంలో ఈ పద్ధతిని ఏ విధంగా అనుమతించగలం" అని షా అన్నారు.

# కొడంగల్ ప్రజలు పాలించే శక్తిని ఇచ్చారు...!



(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ అవకాశాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి 25 శాతం ఎమ్మెల్యేలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎవరూ హైదరాబాద్ వరకూ రావాల్సిన పనిలేదని.. చిట్టీ రాసిస్తే తానే కొడంగల్‌కు వచ్చి పూర్తి చేస్తా అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక్క సంతకంతో కొడంగల్‌ను వెతుక్కుంటూ అన్నీ ఇక్కడికే వస్తాయని అన్నారు. కొడంగల్ ప్రజలు వెళ్లి.. ఎవరినో.. ఏదో అడగాల్సిన అవసరం లేదని చెప్పారు. మరోవైపు అంతకుముందు.. సోషల్ మీడియా వేదికగా తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంటలతో రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని అభిలషించారు. ఉగాది పండుగ రోజున రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ముఖ్య నాయకులు, అధికారులు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# హిమాచల్‌ప్రదేశ్‌లో 2 హైడల్ ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందంలో భాగంగా హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో సెలీ ప్రాంతంలో 400 మెగావాట్లు, మియార్‌లో 120 మెగావాట్ల జలవిద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. స్థలంతో పాటు సహకారాన్ని అందించినందుకుగాను 40 ఏళ్ల పాటు హిమాచల్‌ప్రదేశ్‌కు 12-40 శాతం మధ్య విద్యుత్‌ను తెలంగాణ ఉచితంగా సరఫరా చేయనుంది. 40 ఏళ్ల ఒప్పంద గడువు ముగిసిన తర్వాత రెండు విద్యుత్ కేంద్రాలపై హిమాచల్‌ప్రదేశ్‌కు యాజమాన్య హక్కుల పూర్తి స్థాయిలో బదిలీ కానున్నాయి. విద్యుత్ భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

చర్ల/చింతూరు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. తొమ్మిది రోజుల క్రితం ఈ నెల 20న బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌ను మరువక ముందే శనివారం మరో ఘటన చోటుచేసుకుంది. సుక్మా జిల్లా కెర్లపాల్ పోలీసస్టేషన్ పరిధిలోని ఉప్పంపల్లిలో శనివారం ఉదయం 8 గంటల సమయంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 17 మంది మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో 11 మంది మహిళలు ఉన్నారు. మృతుల్లో దర్భా డివిజన్ కమిటీ కార్యదర్శి, ప్రత్యేక జోనల్ కమిటీ సభ్యుడు కుహ్దామి జగదీశ్ అలియాస్ బుధ్రా కూడా ఉన్నాడు. ఇతనిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. కాగా, ఎదురుకాల్పుల్లో నలుగురు జవాన్లకు కూడా గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురు డీఆర్‌జీ, మరొకరు సీఆర్‌పీఎఫ్ జవాను ఉన్నారు. గాయపడ్డ జవాన్ల పరిస్థితి నిలకడగా ఉందని బస్తర్ రేంజ్ మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ ఐజీ సందర్‌రాజ్ తెలిపారు. గాయపడ్డ జవాన్లను హెలికాప్టర్‌లో రాయపూర్ ఆస్పత్రికి తరలించారు. 17 మంది మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఉప్పంపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారంతో డీఆర్‌జీ, 159 బెటాలియన్‌కు చెందిన సీఆర్‌పీఎఫ్ జవాన్లు అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఇరుపక్షాల మధ్య ఎదురుకాల్పులు జరిగి 17 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. కాగా, శనివారం సాయంత్రం వరకు మృతుల్లో ఏడుగురిని గుర్తించినట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన దర్భా డివిజన్ కమిటీ కార్యదర్శి జగదీశ్ స్వస్థలం సుకుమా జిల్లా కుకనార్ గ్రామం. 2013లో 30 మంది కాంగ్రెస్ నాయకులను హత్య చేసిన ఘటన, 2023లో జవాన్లు ప్రయాణిస్తున్న వాహనాన్ని పేల్చివేసి 10 మందిని హత్య చేసిన ఘటనల్లో జగదీశ్ నిందితుడు. కాగా, ఛత్తీస్‌గఢ్‌లో ఒకే నెలలో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి.

# నేతల చుట్టూ కాదు, ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి, పసుపు జెండా అంటేనే తెలుగు ప్రజలకు ఒక ఎమోషన్ అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ అన్నారు. తెలుగుదేశం ఆవిర్భావం ఒక సంచలనమైతే.. తొలి గెలుపు ఒక చరిత్ర అన్నారు. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా.. వాటిని తిరగరాయాలన్నా అది టీడీపీకే సాధ్యమన్నారు. టీడీపీ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడారు. 'ఎన్టీఆర్ అనే మూ డు అక్షరాలు తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి.. తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్. దేశానికి అభివృద్ధిని పరిచయం చేసింది చంద్రబాబు. దేశంలో అత్యధిక పింఛను ఇస్తుంది మన ప్రభుత్వమే. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే మేనిఫెస్టోలో ఇచ్చిన 177 హామీల్లో 55 పూర్తిగా అమలు చేశాం. 49 పాక్షికంగా అమలు చేశాం. దాదాపు సగానికి పైగా హామీలు అమలయ్యాయి." అని లోకేశ్ వివరించారు. రెడ్ బుక్ గురించి చెబితే కొంత మందికి గుండెపోటు వస్తుందని, కొంత మంది బాత్ రూంలో జారిపడి చేతులు విరగ్గొట్టుకుంటున్నారన్నారు. 'అర్థం అయిందా రాజా ?' అని లోకేశ్ వ్యాఖ్యానించారు. తెలుగుదేశం జెండా పీకేస్తామన్నవారే అడ్రెస్ లేకుండా పోయారన్నారు. టీడీపీకి గల్లీ పాలిటిక్స్‌తోపాటు ఢిల్లీ పాలిటి క్స్ కూడా తెలుసునన్నారు. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా, ఎప్పుడూ స్వార్థానికి వాడుకోలేదని, రాష్ట్ర ప్రయోజనాలే మన కు ముఖ్యమన్నారు. అబ్దుల్ కలాం ను రాష్ట్రపతిగా చేయడంలో, అంబేద్కర్‌కు భారతరత్న రావడంలో.. బాలయోగిని పార్లమెంటు తొలి దళిత స్పీకర్‌గా చేయడంలో టీడీపీ కృషి ఉందని లోకేశ్ గుర్తుచేశారు. ద"కార్యకర్తల కోసం నేను బయట ఎంత పోరాడుతానో పార్టీలో కూడా అంతే పోరాడతాను. పార్టీ కోసం కష్టపడే కార్యకర్త, నాయకులను గుర్తించడమే నా లక్ష్యం. అందుకే పార్టీ ముందు ఒక ప్రతిపాదన ఉంచాను. రెండు విడతలు ఒక పదవి చేసిన తర్వాత అంతకన్నా ఉన్నత పదవికైనా వెళ్లాలి లేదా ఒక విడత విరామమైనా తీసుకోవాలి. ఇది జరిగితే పార్టీలో అన్ని స్థాయిల్లో కదలిక వస్తుంది. గ్రామస్థాయి నాయకుడు కూడా రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగే అవకాశం వస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నాలుగోసారి పనిచేస్తున్నా.. పార్టీలో ప్రక్షాళన నాతోనే మొదలు పెట్టండి. సీనియర్లను గౌరవిస్తా. పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తా.. ఇదే నా స్టైల్. పార్టీ మరో 40 ఏళ్లు బతకాలి అంటే కొత్త రక్తం ఎక్కించాలి. దానికి అందరి సహకారం కావాలి. పనిచేసే వారికే పదవి అనేది నా నినాదం. నాయకుల చుట్టూ కాదు, ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు. పార్టీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తాం. త్వరలోనే అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తాం'.

3
సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
# అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
## ప్రకాశం - బాపట్ల
ఆదివారం 30 -3-2025

## ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



ప్రకాశం / మర్రిపూడి అస్త్రం ప్రతినిధి: ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. శనివారం మర్రిపూడిలో ఎమ్మార్వో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పకుండా తక్షణమే సమస్యలు పరిష్కరించాలన్నారు. పాస్ పుస్తకాలు ఆన్ లైన్ , భూ సంబంధిత సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రతకి ప్రాధాన్యతనివ్వాలని మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు.

# ప్రత్యేక కార్యక్రమానికి ప్రతిష్టాత్మక అవార్డు

### బంగారు బాల్యం కార్యక్రమానికి ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు
### నిర్వాహకుల చేతుల మీదగా అందుకున్న జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**ఒంగోలు అస్త్రం ప్రతినిధి :** గ్రామాల్లోనూమండలాల్లోనూ డివిజన్లలోనూ జిల్లా కేంద్రంలోనూ జిల్లావ్యాప్తంగాగత 7 నెలలుగా వినిపిస్తున్న పేరు "బంగారు బాల్యం" !.. ప్రకాశం జిల్లాలో అమలవుతున్న ఈ కార్యక్రమం డిసెంబరులో సి.ఎం.నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సమావేశంలో ప్రతిధ్వనించింది. ముఖ్యమంత్రి సైతం కార్యక్రమ నిర్వహణపై మెచ్చుకున్నారు. ఇప్పుడు ఏకంగా స్కోచ్ అవార్డును సైతం కైవసం చేసుకుంది! శనివారం ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్కోచ్నిర్వాహకుల చేతుల మీదగా జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఈ అవార్డును అందుకున్నారు. తద్వారా యావత్ దేశాన్నీ ' బంగారు బాల్యం ' ఆకర్షించింది !.. ప్రతి ఒక్కరికీ చర్చనీయ అంశంగా మారింది!!.

**కలెక్టర్ మానస పుత్రిక !**

జిల్లా కలెక్టరుగా ఏ.తమీమ్ అన్సారియా గత ఏడాది జూన్ 27న బాధ్యతలు చేపట్టారు. భౌగోళికంగా, సామాజికంగా భిన్న పరిస్థితులు ఉన్న జిల్లాపై అవగాహన కోసం జూలై నెలలో ఆమె విస్తృతముగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ క్రమంలో జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతుండడాన్ని గమనించారు. ఇలాంటి బాలికలలో పోషకాహార లోపాన్నీ గుర్తించారు. అదే నెల 27న ఒంగోలులోని బాల సదన్ , శిశుగృహను కూడా కలెక్టర్ సందర్శించారు. ముద్దులొలికే పాలబుగ్గల చిన్నారులు తల్లిప్రేమకు నోచుకోలేక, తండ్రి ఆదరణ లభించక అనాథలుగా ఉండడాన్ని చూసి చలించిపోయారు. ఒక స్త్రీగా, ఇద్దరు బిడ్డల తల్లిగా ఉన్న ఆమె హృదయం ద్రవించింది !. పసిబిడ్డలను ప్రేమతో ఎత్తుకొని హత్తుకున్నారు. జిల్లా పరిపాలనా అధికారిగా ఉన్న ఆమెకు తన ప్రథమ కర్తవ్యం ఏమిటో బోధపడింది!. బాల్య వివాహాలలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్న ప్రకాశం జిల్లాను ఈ రుగ్మతతోపాటు పోషకాహార లోపం నుంచీ, బాల కార్మిక సమస్యల నుంచీ విడిపించి, ప్రతి బిడ్డ బాల్యం బంగారుమయం చేయాలని తలపోశారు. ఆమె మదిలో మెదిలిన ఈ ఆలోచనకు "బంగారుబాల్యం" అని నామకరణం చేశారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రివర్యులు డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి !. వెన్నుతట్టి ప్రోత్సహించారు నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి !. అంతే వీరిరువురి ప్రత్యక్ష సమక్షంలో ఒంగోలులోని రిమ్స్ ఆడిటోరియంలో ఆగష్టు 29న "బంగారుబాల్యం" కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా.ఇప్పటికే అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలను సమ్మిళితం చేసి, 18 ఏళ్లలోపు పిల్లల సమగ్ర ఎదుగుదలే లక్ష్యంగా ' బంగారు బాల్యం ' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రూపకల్పన చేశారు. జిల్లాలోని పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించి, సాధికారత దిశగా వారిని నడిపించాల్సిన ఆవశ్యకతపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే బాల్య వివాహాలకు కారణమవుతున్న వివిధ అంశాలను అన్వేషించి, సామాజికంగానూ, బాధిత బాలిక కుటుంబపరంగానూ ఎదురవుతున్న సమస్యలను ( వలనరబుల్ కండీషన్స్ ) పరిష్కరించడానికి ప్రతి కేసును సవాలుగా తీసుకోవాలని నిర్ణయించారు. ఇందుకోసం చిన్నారులే కేంద్రంగా ( చైల్డ్ సెంట్రిక్ ) ఉండేలా వివిధ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు వాటిల్లో పిల్లలు కూడా పాల్గొనేలా చేసేలా చర్యలు చేపట్టారు. వయస్సు వారీగా పిల్లల అవసరాలను గుర్తించి ప్రభుత్వపరంగా వాటిని సమగ్రంగా సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఇళ్లల్లో కాకుండా ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా పర్యవేక్షించి నవజాత శిశువులకు అవసరమైన బర్త్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు మంజూరు చేయటం, సకాలంలో టీకాలు వేసి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఉండడం, పిల్లల్లో పోషకాహార లోపాన్ని సరిదిద్దటం, వయస్సును బట్టి అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు చేరుతున్నారో లేదో నిరంతరం పర్యవేక్షించటం, వాటిల్లో టాయిలెట్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం, డ్రాప్ అవుట్ పిల్లలు ఉంటే వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, బాల పంచాయతీలు, కిషోర బాలికల క్లబ్బులు ఏర్పాటు చేసి వాటిల్లో వారి అవసరాలపై వారే చర్చించేలా ఏర్పాటు చేయటం, బాలల హక్కుల ఉల్లంఘన జరగకుండా చేయడమే లక్ష్యంగా బంగారు బాల్యం కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ లక్ష్యాలను సాధించడానికి గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రత్యేకముగా ' బంగారు బాల్యం కమిటీ ' లను కలెక్టర్ ఏర్పాటు చేశారు. ప్రతినెలా మొదటి శుక్రవారం గ్రామస్థాయి కమిటీలు, రెండో శుక్రవారం మండల స్థాయి, మూడో శుక్రవారం డివిజన్ స్థాయి, నాలుగో శుక్రవారం జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహిస్తున్నారు. గ్రామ స్థాయి కమిటీలో పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన వి.ఆర్.ఓ, మహిళా సంరక్షణ కార్యదర్శి, సర్పంచ్, వార్డు మెంబర్లు, ఎం.పి.టి.సి, ఆశా/ ఏ.ఎన్.ఎం., అంగన్వాడి, బాలలు / మహిళల సంరక్షణ కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సెర్ప్ లో పనిచేస్తున్న వి.ఓ., పాఠశాల హెడ్ మాస్టర్, స్థానిక పిల్లలు / వారి తల్లిదండ్రులు సభ్యులుగా ఉంటారు. ఇదే తరహాలో మండల, డివిజన్ కమిటీలను కూడా కలెక్టర్ నియమించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేశారు. కేవలం కమిటీలు ఏర్పాటు చేయడంతోనే సరిపెట్టకుండా ' బంగారు బాల్యం ' లక్ష్యాలను, వాటిని చేరుకోవటానికి చేపట్టాల్సిన చర్యలను ఆయా కమిటీల్లోని సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వయంగా కలెక్టరే వివరించారు.

ఇందుకోసం ప్రత్యేకంగా డివిజన్ స్థాయి అవగాహన మీటింగ్స్ నిర్వహించారు. తాను చేస్తున్న ఈ యజ్ఞంలో సార్డ్స్, యునిసెఫ్, చిల్డ్రన్ బిలీవ్, ఐ.జె.ఎం, ఏ.వీ.ఏ, కే. ఎస్.సీ.ఎఫ్, రిలయన్స్ ఫౌండేషన్, ఐ.టీ.సీ, ఎం.వీ.ఎఫ్, గ్రామాలయ, బచ్పన్ బచావో ఆందోళన్ వంటి స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వాములు చేసి వాటి సహకారం తీసుకుంటున్నారు. మరోవైపు, గత ఏడాది జరిగిన బాలల వారోత్సవాలను రోజుకొక ఇతివృత్తముతో జిల్లావ్యాప్తంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. అంతేకాదు వీటి ముగింపు ఉత్సవాలను ' బంగారు బాల్యం ' సాధన దిశగా స్వీయ పర్యవేక్షణలో పండుగ వాతావరణంలో ఒంగోలులో ఆమె జరిపించారు.

**వెట్టిచాకిరీపై విజిలెన్స్ ..!**

వెట్టిచాకిరీ ఏ రూపంలోనూ ఉండకుండా, అసలు బాలలతో ఇలాంటి పనులను ఎంత మాత్రమూ చేయించకుండా చూడటం కోసం కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. 2014లో ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి ప్రకాశం జిల్లాలోనే అన్సారియా అధ్యక్షతన జిల్లాస్థాయి బాండెడ్ లేబర్ విజిలెన్స్ కమిటీ సమావేశం గత నవంబరులో నిర్వహించారు. ఇందుకు చర్యలు తీసుకోవటం ద్వారా బాలల హక్కుల పరిరక్షణకు తన ప్రాధాన్యం ఏమిటో ఆమె తేటతెల్లం చేశారు !!. అంత మాత్రమే కాదు.బంగారు బాల్యం కార్యక్రమం క్రింద వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన చర్యలపై నిరంతర పర్యవేక్షణ కోసం కలెక్టరేట్ లో ఒక రిసోర్స్ సెంటరును కూడా తాజాగా ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి సమాచారం ఇక్కడ లభిస్తుంది. ఈ కేంద్రానికి ఇద్దరు నోడల్ అధికారులను కలెక్టర్ నియమించారు. నీతి ఆయోగ్ తోనూ ఈ రిసోర్స్ సెంటరును అనుసంధానం చేశారు. స్కోచ్ అనేది ఒక ప్రైవేట్ స్వతంత్ర సంస్థ. ఈ స్వతంత్ర సంస్థ అందించే పురస్కారాలను ఉన్నత పౌర గౌరవంగా అభిప్రాయపడతారు. సమాజాభివృద్ధికి ఉపయోగపడేలా నాయకత్వం, పరిపాలన, సేవలు అంశాలలో వ్యక్తులు, ప్రాజెక్టులు, సంస్థల సామర్థ్యానికి, అవి అమలు చేస్తున్న వినూత్న విధానాలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రకటిస్తుంది. అవార్డుకు ఎంపిక చేయటానికి స్కోచ్ లో ప్రత్యేక జ్యూరీ కూడా ఉంటుంది.పరిపాలనాపరంగా జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న బంగారు బాల్యం కార్యక్రమం గురించి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఈ సంస్థకు ప్రతిపాదనలు పంపించారు. ఈ కార్యక్రమ నేపథ్యము, లక్ష్యాలు, అమలు చేస్తున్న తీరు, క్రమంగా సాధిస్తున్న పురోగతిని స్కోచ్ సంస్థ ప్రతినిధులకు వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ వివరించారు. కలెక్టర్ ప్రజెంటేషనుతో పాటు పబ్లిక్ ఒపీనియన్, నిపుణుల ఓటింగును కూడా ఈ సంస్థ పరిగణనలోకి తీసుకుని అవార్డుకు ఎంపిక చేసింది.జిల్లాకు ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు వచ్చేలా ' బంగారు బాల్యం ' కార్యక్రమాన్ని అమలు చేస్తున్న కలెక్టరును రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమాత్యులు డా. డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## హిందువులకు తెలుగు సంవత్సరాది ఉగాది

ప్రజలకు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

వైఎస్ఆర్సిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సిరిగిరి గోపాల్ రెడ్డి



పొన్నలూరు : అస్త్రం న్యూస్ : ఉగాది పండుగతోనే తెలుగు సంవత్సరం ప్రారంభమవుతుందని, తెలుగు సంవత్సరాది ఉగాది అని వైయస్సార్సీపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సిరిగిరి గోపాల్ రెడ్డి తెలియజేశారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. షడ్రుచులతో చేసే ఉగాది పచ్చడి సర్వరోగ నివారిణి అన్నారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ఉగాది పండుగ నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఉగాది రోజు పండితులు వినిపించే పంచాంగ శ్రవణాలు భవిష్యత్తులో జరిగే మంచి, చెడుల గురించి తెలియజేస్తాయన్నారు. ప్రజలు ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరారు.

## ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీల్లో కాంస్య పతాకం






ప్రకాశం అస్త్రం ప్రతినిధి: భారత ప్రభుత్వం ఉద్యోగులకు నిర్వహించే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖో ఖో క్రీడా పోటీలు ఈ నెల మార్చి 20 నుండి 24 వరకు ఢిల్లీ లో జరిగినవి ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులు జట్టు పాల్గని కాంశ్య పతకం సాధించింది, ఈ జట్టు లో ప్రకాశం జిల్లా లోని రుద్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వ్యాయామ ఉపాద్యా యుడి గా పని చేస్తున్న కరిచేటి హనుమంతరావు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరిచి జట్టు కాంశ్య పతకం సాధించటం లో కీలక భూమిక పోసించారు. ఈ సందర్భంగా పాఠశాల లో హనుమంతరావు ను పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ సమావేశం లో ప్రధానోపాధ్యాయులు కాకర్ల శ్రీనివాసరావు మండలం టీడీపీ నాయకులు కూకుట్ల శరత్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘ నాయకులు వై శీనయ్య పాల్గొని అభినందించారు.

## మండల ప్రజలందరికీ శ్రీ విశ్వావసునామ తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

టిడిపి నాయకులు అమడసాని బాల కేశవరెడ్డి



చంద్రశేఖర్, అస్త్రం, మార్చి29: చంద్రశేఖరపురంమండల ప్రజలందరికీ మండల నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు అమడసాని బాల కేశవరెడ్డి విశ్వనామ తెలుగు సంవత్సర ఉగాది శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ పాత, కొత్త సంవత్సరపు చేదు, తీపి, వగరు రుచులను పోలిన ఉగాది పచ్చడిలాంటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కొత్త ఆశలతో నూతన తెలుగు సంవత్సరంలో ఉగాది పచ్చడిని ప్రసాదముల సేకరించి నూతన సంవత్సరమునకు స్వాగతం పలుకుతున్న వేళ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

# వాడవాడల్లోనూ టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





కందుకూరు అస్త్రం ప్రతినిధి : కందుకూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో, వార్డుల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో కందుకూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో తెలుగుదేశం గ్రామ వార్డు అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు సమక్షంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా మాజీ ముఖ్యమంత్రివర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో గ్రామ వార్డు అధ్యక్షులు తెలుగుదేశం జెండాలను ఎగరవేశారు.పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ కేకును కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ జిందాబాద్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, మంత్రివర్యులు నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి కందుకూరు నియోజకవర్గ యువ నాయకులు ఇంటూరి నాగేశ్వరరావు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి,9 నెలల కాలంలోనే అధికారంలోకి తీసుకొచ్చి, పేదల ఆకలి తీర్చేందుకు కిలో రెండు రూపాయలు బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. అదేవిధంగా మహిళలకు, పురుషులతో సమానంగా ఆస్తి హక్కు కల్పించారన్నారు. అన్ని వర్గాలను సమానంగా అభివృద్ధి చేసుకుంటూ, విద్య వైద్య రంగానికి పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ మరియు వార్డు అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
ఆదివారం 30 -3-2025

# తెలుగువారి ఆత్మ గౌరవం, అభివృద్ధి కోసం టీడీపీ ఆవిర్భావం

**పార్టీ స్థాపించి అన్న ఎన్టీఆర్ సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు**

**43 ఏళ్ల నుంచి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని పార్టీ నిలబడిందంటే అది కార్యకర్తల త్యాగ ఫలమే**

**కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా, చంద్రబాబు, లోకేష్ అండగా నిలుస్తున్నారు**

**మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**





ప్రకాశం / తూర్పు నాయుడుపాలెం / పొన్నలూరు / మర్రిపూడి అస్త్రం ప్రతినిధి: తెలుగువారి ఆత్మ గౌరవం, అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది, పార్టీ స్థాపనతో అన్న ఎన్టీఆర్ సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా శనివారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలో ఏపీ మ్యారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి మంత్రి టీడీపీ జెండా ఆవిష్కరించారు. అనంతరంపొన్నాలూరు,మర్రిపూడిలోనూ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి టీడీపీ జెండా ఆవిష్కరించి కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూబడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం టీడీపీ ఆవిర్భవించింది. పార్టీ స్థాపనతో అన్న ఎన్టీఆర్ సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు. దేశంలో మొదటిసారి పేదవారి సంక్షేమం గురించి ఆలోచించిన మానవతావాది ఎన్టీఆర్. మధ్యాహ్న భోజన పథకం, 2 రూపాయలకే కిలోబియ్యం పథకం, సింగిల్ విండో విధానం, ఆస్తిలో స్త్రీలకు వాటా హాక్కు, పేదలకు పక్కా ఇళ్ళు, వృద్ధాప్య పించన్లు, జనతా వస్త్రాల పంపిణీ, పటేల్-పట్వారీ వ్యవస్థ రద్దు, పద్మావతీ విశ్వవిద్యాలయం ఏర్పాటు, మహిళల కోసం విద్యాసంస్థలు, విద్య మరియు ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారు.ఆ మహనీయుడు పెట్టిన పార్టీ 43 ఏళ్ల నుంచి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని పార్టీ నిలబడిందంటే అది కార్యకర్తల త్యాగ ఫలమే. కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా, చంద్రబాబు, లోకేష్ అండగా నిలుస్తున్నారు. తెలుగువారు ఎక్కడున్నా నెం.1 గా ఉండాలన్నదే చంద్రబాబు, టీడీపీ సిద్ధాంతం. దళితుల్ని రాష్ట్రపతి, లోక్ సభ స్పీకర్ చేసిన ఘనత టిడిపిదేనన్నారు. రాష్ట్రంలో పేదరికాన్ని అంతం చేసేందుకు ఉగాది నాడు పి 4 పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# కోవిలంపాడులో ఘనముగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చంద్రశేఖరపురం అస్త్రం మార్చి 29: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాలతో కోవిలంపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ముందస్తు ఉగాది పండుగ సంబరాలను, ఆనందోత్సవాలను తలపించాయి ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు ప్రజాస్వామ్య విలువలను తెలుగుజాతి గౌరవాన్ని ప్రతిబింబించేలా రూపొందించి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగుదేశం పార్టీ జెండాను 1982 సంవత్సరంలో ఆవిష్కరించారని, పార్టీ స్థాపనతో అన్న ఎన్టీఆర్ సమాజంలో విప్లాత్మక మార్పులకు నాంది పలికి బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం ,విద్యా మరియు ఉద్యోగాలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందని అన్నారు పసుపు పచ్చని రంగులతో మధ్యలో హృదయ ఆకృతి కలిగిన తెలుగుదేశం పార్టీ జెండా రైతు కార్మిక విద్యార్థి మధ్యతరగతి ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అప్పట్లో నందమూరి తారక రామారావు ప్రకటించారని తెలిపారు పసుపు రంగు తెలుగుజాతి సంప్రదాయాన్ని పచ్చని రంగు అభివృద్ధిని తెలియపరుస్తుందని తెలుగుదేశం పార్టీ జెండా పార్టీ సిద్ధాంతాలను ప్రజల పట్ల పార్టీ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కుటుంబ సభ్యులని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇచ్చి వారి అభ్యున్నతికి పాటుపడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కనిగిరి ప్రాంత అభివృద్ధి గురించి చర్చించి కనిగిరి నియోజకవర్గాన్ని పరిశ్రమలతో అభివృద్ధి మరియు సంక్షేమము కార్యక్రమాలను చేపడుతున్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో అమడసాని కేశవరెడ్డి, మాజీ సర్పంచ్ నన్నసాని యయాద్రి, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, శ్రీ నారాయణస్వామి దేవస్థాన కమిటీ మాజీ మెంబర్ పాలపర్తి నారాయణరావు, సందలూరి కాశయ్య, వెంకటసుబ్బయ్య, కాలువ నరసయ్య, కాలువ సాలేం, రాజు, పడుచూరి మోషే పలువురు పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు



## అభాగ్యుల ఆసరా సీఎం సహాయనిధి

**115 మందికి సహాయ నిధి పంపిణీ**

**ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**

**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** అభాగ్యుల జీవితాలకు సహాయకరంగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు.ఈ సీఎం సహాయనిది పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనారోగ్య సమస్యలతో వివిధ ప్రైవేట్ ఆసుపత్రిలలో వైద్యం పొంది సీఎం సహాయనిది కొరకు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో దరఖాస్తు చేసుకోగా 115 మంది లబ్ధిదారులకు గాను (సుమారు కోటి రూపాయలలు) 99,80,103/- చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు కనిగిరి నియోజకవర్గంలో 222 మందికి గాను 2,29,16,214/- చెక్కులులబ్ధిదారులకు అందజేసి ఆర్థిక ఇబ్బందులలో వారికి అండగా నిలవడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఇందులో భాగంగా వచ్చే నెల 2 న పీసీ పల్లి మండలంలో రిలయన్స్ బయో గ్యాస్ ఏర్పాటు చేస్తున్నారు.అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

## ఏకునాంపురం లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చంద్రశేఖరపురం అస్త్రం ప్రతినిధి : మండలంలోని చర్లపల్లి పంచాయతీ ఏకునాంపురంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, పార్టీ జెండా ఆవిష్కరణ వేడుక ఘనంగా నిర్వహించారు.పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ప్రజాస్వామ్య విలువలను, తెలుగు జాతి గౌరవాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ జెండాను తొలిసారి 1982లో ఆవిష్కరించారు.పసుపు పచ్చని రంగులతో, మధ్యలో హృదయ ఆకృతి కలిగిన ఈ జెండా, రైతు, కార్మిక, విద్యార్థి, మధ్యతరగతి ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తుందని నందమూరి తారక రామారావు ప్రకటించారు. పసుపు రంగు తెలుగు జాతి సాంప్రదాయాన్ని, పచ్చని రంగు అభివృద్ధిని తెలియపరుస్తుందని చెప్పారు.ఈ వేడుకలో దాసరి మల్లిఖార్జున రావు కేతానబోయిన పెద్దయ్య మాదినేని శ్రీనివాసులు కె. తిరుపతయ్య ఉర్లగంటి మాలకొండరాయుడు ఫోన్ తిరుపతయ్య ఏ. కిషోర్ పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని ఈ జెండా పార్టీ సిద్ధాంతాలను, ప్రజల పట్ల పార్టీ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు.



## తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన గూడంశెట్టి రవి, ఆర్ కె వలి





పామూరు, అస్త్రం, మార్చి29: ప్రజలందరికీ జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ కె వలి తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ పాత, కొత్త సంవత్సరపు చేదు, తీపి, వగరు రుచులను పోలిన ఉగాది పచ్చడిలాంటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కొత్త ఆశలతో నూతన తెలుగు సంవత్సరంలో ఉగాది పచ్చడిని ప్రసాదముల సేకరించి నూతన సంవత్సరమునకు స్వాగతం పలుకుతున్న వేళ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు .

## కొత్తూరు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు



కనిగిరి : అస్త్రం ప్రతినిధి : పట్టణంలోని కొత్తూరు ఏడవ వార్డు లో వెలసిఉన్నా కోదండ రామస్వామి వారి చల్లని దీవెనలు కొత్తూరు ప్రజలకు, యువకులకు ఉండాలని,తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలుతెలుపుతూ, ప్రతి ఒక్కరు ఉగాది పండుగను కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

## ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





కనిగిరి అమరావతి మైదానంలో లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించి దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూమాలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీకి ఎనలేని కృషి చేసిన సీనియర్ నాయకులను సత్కరించారు. ఏప్రిల్ 2 న రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ భూమి పూజా కార్యక్రమంలో భారీగా హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



5
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం 30 -3-2025

# మైనింగ్ మాఫియా అక్రమాలపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ చే దర్యాప్తు చేయాలి

## మైనింగ్ అధికారులపై చర్య తీసుకోవాలి: సిపిఎం



రొలుగుంట అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : మైనింగ్ మాఫియా అక్రమాలపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ చే దర్యాప్తు చేయాలని మైనింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు.అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలంలో రోలుగుంట. కొవ్వూరు. ఎదురువలస. నిండుగొండ. కంచు కోమ్మలి. వడ్డీపా శరభవరం నిండు కొండ. నాయుడుపాలెం గ్రామాల్లో2007 సంవత్సరం నుండి34 నల్లగా క్వారీలు ఉన్నాయి. వీటిలో లీజు ఫీడ్ ఉన్న 7 క్వారీలు మాత్రమే. 5: నల్లరాయి పర్యావరణ అనుమతులు మాత్రం ఉన్నాయి. మిగిలి ఉన్న క్వారీలకి ఎటువంటి అనుమతులు లేవు. ఈ క్వారీ ప్రభావత గ్రామాల్లో 25వేళ్ళ మంది జీవనం సాగిస్తున్నారు. ప్రధానంగా ఈ గ్రామాల్లో ఫ్లోరైడ్ గ్రామాలుగా ప్రభుత్వం గుర్తించింది.2008 సంవత్సరంలో ప్రత్యేకించి గుర్తించింది రోలుగుంట మండల కేంద్రంలో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేశారు. వినియోగంలోకి తీసుకురాలేదు. నేడు అనుమతులు లేకుండా గ్రానైట్ పర్యలు విచ్చలవిడిగా తవ్వకాలు గత 2020 సంవత్సరంలో కంచు కొమ్మలే రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 1 రాయిని తవ్వడంతో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ జిల్లా అధికారి సమకమైన దర్యాప్తు చేసి క్వారీకి 5 కోట్ల 68 లక్షల 48 వేల 980 రూపాయలు పెనాల్టీ వేశారు. తన రాజకీయ పలుకుబడి ఉపయోగించుకొని 25 లక్షల రూపాయలు మాత్రమే చెల్లించారు.గనుల చట్టం 31(1) ఉల్లంఘిస్తూ క్వారీల్లో అతి శక్తివంతమైన పెల్లిళ్లు తో క్వారీ ప్రబావత గ్రామాల్లో ఉన్న ఇల్లు మారుతున్నాయి.నేలబావులు ఇంకుపోతున్నాయి నీరు కలుషితం అవుతున్నాయి. ఉదయం 12 గంటల మధ్యలో నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న బాంబ్ బ్లాస్టింగ్ ఫలితంగా వెలువ డే 10 -40 కిలోల బండ్రాళ్లు కిలోమీటర్ దూరంలో ఎగిసిపడుతున్నాయి. చుట్టుపక్కల గ్రామస్తులు పశువులు మేపుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. నిశ్శబ్దంగా పేలే అదినాత యంత్రాలు ఉన్నప్పటికీ వాటి వినియోగంలో తీసుకురాకుండా అతి శక్తివంతమైనటువంటి పేలుళ్లకు పాల్పడుతున్నారు. క్వారీలో డ్రిల్లింగ్ చేసేందుకు శక్తివంతమైన జిలేటిన్ స్టిక్స్ వాడుతున్నారు. వీటిని వినియోగించాలంటే లైసెన్స్ కలిగిన వారు మాత్రమే వాటిని సరఫరా చేయాలి. కానీ మైనింగ్ కంపెనీలు అండదండలతో ఏదేచ్ఛంగా అక్రమ మైనింగ్ పాల్పడుతున్నారు. గత 2023 సంవత్సరంలో పర్యావరణ అనుమతులు కోసం 5 నల్లరే క్వారీలు గ్రామ సభలు నిర్వహించారు. ఈ క్వారీలకి పర్యావరణం అనుమతులు ఇవ్వకూడదని అనేకమంది గ్రామస్తులు వ్యతిరేకించిన. రాజకీయ అండదండలతో పర్యావరణాన్ని అనుమతులు పొందారు. పర్యావరణ అనుమతులు సభలో ప్రజలకి గ్రామాల్లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేస్తాం. సురక్షకు మంచినీళ్లు సరఫరా చేస్తాం. గ్రామ హామీ ఇచ్చిన అధికారులు. నేడు ఆ లామీలు అమలు కాలేదు నేటికి 18 సంవత్సరాలు అవుతున్నాయి నల్ల క్వారీలు పనులు ప్రారంభించి. రాయలు తోలుకుపోయారు తప్ప. ఒక గ్రామానికి సి ఎస్ ఆర్ ఫండ్స్ ఖర్చు పెట్టలేదు. నేడు భారీ వాహనాల ద్వారా నిబంధనకు విరుద్ధంగా అతికి బరువును లారీలను నడుపుతున్నారు. దీనివల్ల బుచ్చింపేట ఆర్చ్ ధ్వంసం చేశారు. రాయలు తోలుకపోవడం తప్ప పర్యావరణాన్ని కాపాడటానికి ఎటువంటి మొక్కలు నాటడం లేదు.2020 సంవత్సరంలో విజిలెన్స్ అండ్ ఫోర్స్ మెంట్ జిల్లా అధికారి కంచు గుమ్మలే సర్వే నెంబరు ఒకటి తనకిచ్చిన లీజు ఏరియా దాటిపోయి 89066.8 సి యు ఎం నల్లరాయి క్వారీల ప్రభాత గ్రామాల్లో ఫ్లోరైడ్తో అనేకమంది ఇబ్బందులు పడుతున్న అటు అధికారులు పట్టించుకోలేదు. క్వారీ యాజమాన్యం పట్టించుకోలేదు. రోడ్లన్నీ ధ్వంసం అయిపోతున్నాయి. నిబంధనలు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మైనింగ్ కంపెనీలపై సమగ్రమైన దర్యాప్తు చేసి చర్య తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈ చిరంజీవి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాంగి చంద్రయ్య పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం

### నీటి సంఘం చైర్మన్ సింగంపల్లి శ్రీరామ్ మూర్తి


చీడికాడ అస్త్రం ప్రతినిధి: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది ఒక టిడిపి తోనే సాధ్యమవుతుందని సిరి జామ్ ఛానల్ నీటి సంఘం చైర్మన్ సింగంపల్లి శ్రీరామ్ మూర్తి అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండలంలోని కండివరం గ్రామంలో బండారు దయాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా జండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కై నాడు దివంగనేత ఎన్టీ రామారావు పార్టీ స్థాపించారన్నారు. ఎన్టీఆర్ ఏ లక్ష్యంతో పార్టీ స్థాపించారు అదే లక్ష్యంతో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ రాష్ట్ర సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఎంతమంది నేతలు వచ్చినా టిడిపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయలేరన్నది జగమెరిగిన సత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి, ఎస్ వి ఎస్ నాయుడు, నీటి సంఘం డైరెక్టర్ కొలుపూరి వరాహమూర్తి, గుల్లిపల్లి వరాహమూర్తి. గ్రామంలోని టిడిపి కార్యకర్తలు నాయకులు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలను పంచిపెట్టారు.

## పేదల అభివృద్ధి టిడిపి లక్ష్యం

### కొనాం జలాసాయ వైస్ చైర్మన్ చిన్నం నాయుడు



చీడికాడ అస్త్రం ప్రతినిధి: పేదల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం పేదల అభివృద్ధికి కృషి చేస్తుందని కోణం జలాసాయ వైస్ చైర్మన్ కొట్టియాడా చిన్నం నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం మండలంలోని తుని వలస పంచాయతీ కేంద్రంలో నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందాయన్న, పేదలు అభివృద్ధి చెందారన్న అది తెలుగుదేశం ప్రభుత్వం పాలనలోనే అన్నారు. పేదల కోసం ప్రత్యేకంగా దివంగత ఎన్టీఆర్ పార్టీని నెలకొల్పారని అదే లక్ష్యంతో పార్టీ దిని దినాభివృద్ధి చెందుతూ రాష్ట్రమని పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరవ వార్డు మెంబర్ సిరసపల్లి నానాజీ, బూత్ ఇన్చార్జి నానాజీ, సిరసపల్లి నారాయణరావు, వరాహపురం రమణ, శిరసపల్లిపల్లి జగ్గారావు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నూకాలమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎక్సైజ్ శాఖ మంత్రి

అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: రాష్ట్ర పండుగగా అనకాపల్లి శ్రీ నూకాలమ్మ జాతరకు అమ్మవారి ఎక్సైజ్ శాఖ , జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర పట్టు వస్త్రాలు సమర్పించారు.శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు.మంత్రికి అమ్మవారి దగ్గర ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు ప్రజాప్రతినిధులు అమ్మవారిని దర్శించుకున్నారు.వచ్చిన ప్రజా ప్రతి నిధులను శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ స్వాగతం పలికి అమ్మవారి దగ్గర ప్రత్యేక పూజలు చేయించారు.పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఐదు కోట్లు నిధులు మంజూరు చేసినప్పటికీ కొన్ని అని వార్య కారణాలవల్ల అది మళ్లీ కోర్టు ద్వారా నిధులు ఇప్పుడు ఇంట్రెస్ట్ తో కలిపి ఎనిమిది కోట్లతో మరింత అభివృద్ధి చేయొచ్చని తెలిపారు.భక్తులు ఏటువంటి సౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.



## గొప్పు గరువు, పొర్లు గ్రామాలకు తారు రోడ్డు మంజూరు

అల్లూరి జిల్లా హుకుంపేట అస్త్రం ప్రతినిధి: అల్లూరి జిల్లా,హుకుంపేట మండలం లోని, గన్నేరు పుట్టు పంచాయితీ, గొప్పు గరువు,పొర్లు గ్రామాల ప్రజలు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తారు రోడ్డు మంజూరు చేయాలని ఆందోళ చేపట్టారు.ఈ కార్యక్రమంలో హుకుంపేట మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూగవ్వల మామిడి జంక్షన్ నుండి గొప్పు గరువు పీవీటీజీ గ్రామం,పొర్లు వరకు సుమారుగా 3 కిలోమీటర్లు దూరం సక్రమైన రోడ్డు సదుపాయం లేని కారణంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ,గతంలో రూ 2.50 లక్షలు మండల పరిషత్ నిధుల తో మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టామని,వేసవికాలంలో రవాణా కొంత బాగున్నా,వర్షం పడితే రోడ్డు బురద మయంగా మారి, అంబులెన్స్,జీపులు,వ్యాన్ లు కూడ గ్రామాలకు రావడం లేదని, ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లు కట్టుకోవాలన్న,ఇల్లు, సిమెంట్ మెటీరియల్ తేవడానికి కష్టం గా ఉందని ,తారు రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.తారు రోడ్డు త్వరితగతిన మంజూరు చేయాలని, లేకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఐటీడీఏ ఎదుట ఆందోళన లు చేపడతామనీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పూర్వపు హుకుంపేట మండల అధ్యక్షుడు వంతాల నాగేశ్వరరావు,అప్పన్న,లచ్చన్న,సుబ్బారావు, సింహాచలం,మోహన్ రావు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆవకాండంలో జరుగుతున్న అక్రమాలను నిలుపుదల చేయాలి

అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: అనకాపల్లిలో ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్ బాబు, చెరుకు రైతు సంఘం నాయకుడు కర్రి అప్పారావు, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నాయకుడు కోరిబిల్లి శంకర్రావు మరియు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు కొణతాల హరనాథ్ బాబుల సమావేశం నిర్వహించారు.అనకాపల్లి ఆవకండంలో అక్రమాలపై ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో వక్తలందరూ ఏకవాక తీర్మానంతో ఇటీవలకాలంలో అనకాపల్లి ఆవకండంలో దిగువకుపోయే వరద నీటికి అడ్డుకట్ట వేసేటట్టుగా అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, గ్రావెల్ను తవ్వి బల్లపరుపుగా ఆవకండంలో పేర్చేసి, హద్దులు చెరిపేసి 11 కాలువల జాడలు లేకుండా చేసి అనకాపల్లి పట్టణ, ఎగువ ప్రాంత ప్రజలను వారి ఆస్తులను ముఖ్యంగా పంటలను నీట ముంచేసే కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం జీవీఎమ్సీ వారు వెంటనే నిలుపుదలకు చర్యలు తీసుకొని



నిలుపుదల చేయాలని, అందులో గ్రావెల్ తరలిస్తున్న వాహనాలను ప్రొక్లైనర్లను తక్షణమే సీజ్ చేసి ఆ దుశ్చర్యలకు కారకులైన రియల్ ఎస్టేట్ సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి ఆవకాండములో ఈ విధంగా టౌన్షిప్ల గనక లేచినట్లయితే అనకాపల్లి ఊరు చెరువుగా మారుతుందని అనకాపల్లి దిగువ రైతులకు నీరు చేరే పరిస్థితులు ఉండదని అదే విధంగా అనకాపల్లి ఎగువున ఉన్న పొలాలు నీట మునిగి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాపోయారు. అలా నిలుపుదల చెయ్యలేకపోతే ప్రత్యక్ష పోరాటానికి పిలుపునిస్తామని, తగిన కార్యాచరనను విడుదల చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ తనిశెట్టి సురేష్ బాబు,సిపిఎం నాయకులు కర్రి అప్పారావు,ఆత్మీ పార్టీ నాయకులు కొణతాల హరినాథ్ బాబు, సిపిఐ నాయకులు కోరుబిల్లి శంకర్రావు, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## చోడవరం పంచాయతీ లోని సంతలు ఆశీలు వేలం



చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరం మేజర్ పంచాయితీ లో గల రోజువారి, వారపు సంత లకు శనివారం పంచాయితీ అధికారులు ఆశీలు వేలంపాట నిర్వహించారు. ఈ.ఒ.ఆర్డి ఓ.మహేష్, పంచాయతీ ఈ. ఓ. నారాయణ రావు ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరంకు గాను నిర్వహించిన వేలం పాట లో చోడవరం కు చెందిన ఖండెల్లి వరప్రసాద్ 3లక్షల 61 వేల రూపాయలకు పాడుకున్నట్లు అధికారులు తెలియ జేశారు. గత ఏడాది మూడు లక్షలు 40 వేల రూపాయలకు వెళ్లినట్లు వారు తెలిపారు. సంతల ఆశీలు వసూళ్లు 2025 ఏప్రియల్ ఒకటవ తేదీ నుండి 2026 మర్చి 31 వరకు అమల్లో వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఈఓఆర్డి మహేష్, పంచాయతీ కార్యదర్శి నారాయణరావు, గ్రామ సర్పంచ్ బండి నూకాలమ్మ, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
6
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం 30 -3-2025

## అంటా బొంగులో తాగునీటి సమస్య పరిష్కారం



ముంచంగి పుట్టు. అస్త్రం ప్రతినిధి: మండలంలో గల బరడపంచాయతీ హంట బొంగు గ్రామంలో15 ఆర్థిక సంఘం 2.50 నిధుల తో పైపులైన్ల ద్వారా త్రాగునీరు సౌకర్యం సర్పంచ్ సీసా పార్వతి ఎంపీటీసీ కోడా నబ్బో చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగాశనివారం వారు మాట్లాడుతూ హంట బొంగు గ్రామంలో పైపులైన్లు బోరు ప్లాట్ ఫారం శిధిల వ్యవస్థలో చేరడంతో గ్రామంలో తీవ్రమైన త్రాగునీటి ఎద్దడి నెలకొన్న కొనడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడేవారని వారన్నారు. శిథిల వ్యవస్థలో చేరిన పైపులైన్లు ప్లాట్ ఫారం మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు వినతి పత్రం అందజేయడంతో ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుని వెళ్ళగా పంచాయతీ ఆర్థిక సంఘం నిధులు వెచ్చించి పూర్తిస్థాయిగా మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకుని రావటంతో మంచినీటి సౌకర్యం ఈరోజు గ్రామస్తులకు అందిస్తున్నమన్నారు. నూతన మోటర్ పైప్ లైన్లు ప్లాట్ఫారం ఆ నిధులు వెచ్చించి మరమ్మతులు చేపట్టామని త్రాగునీటి సమస్య ఇప్పుడు తల్లిదండ్రుని వారు అన్నారు. గ్రామ మహిళలందరూ ఈ మంచి అవకాశాన్ని సద్వినిగం చేసుకోవాలని పైపులైన్లు టేపులు ఇష్టానుసారంగా వాడకుండా పాడు చేయరాదని పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధనుర్జాయ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ జయ సూర్య వీఆర్పీలు నీలకంఠం విక్రమ్ వార్డు మెంబర్ కూడా రొయల గ్రామస్తులు నొందో లోక్నాథ్ శ్రీనాథ్ బుద్దు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలు బినామీల హవా విషయంలో

# " నెం 1 "స్థానం హుకుంపేటదే

### ఉద్యమకారులు కాదు కదా దేవుడు కూడా ఆపలేడు







అల్లూరి జిల్లా (హుకుంపేట) అస్త్రం ప్రతినిధి : హుకుంపేట ప్రధాన కేంద్రంలో అక్రమ కట్టడాలు బినామీలు జోరు నెంబర్ 1 స్థానంలో ఉందనే విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడు నిర్మాణం చేపడుతున్న ఈ భవనాలు కూడా అక్రమ కట్టడాలే అది అందరికీ తెలుసు, కానీ గిరిజనుల హక్కులు చట్టాలు కాపాడడం ఉద్యమకారుల వలన కాదు కదా దేవుడు వలన కూడా కాదు ప్రధాన కేంద్రంలో అక్రమ కట్టడాలని పలు పత్రికల్లో మీడియాలో కథనాలు రాగానే అధికారులు వెళ్లడం తక్షణమే పనులు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేయడం రెండు మూడు రోజుల్లో ఆ నిర్మాణాలకు సంబంధించిన పత్రాలు ఉన్నాయని అనడం, లేకపోతే కొంతమంది గిరిజనులు ఇది అక్రమ కట్టడం కాదు నా కష్టార్జితం అని చెప్పడం మామూలే,కానీ బినామీలు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే పూర్వకాలం నుండి ఇక్కడ జీవనం సాగించే నాన్ ట్రైబ్ కి ఒక షాపు ఒక భవనం ఉండాలని బినామీలు పడుతున్న తపన తాపత్రయం అంతకుమించి విశాల కరమైన హృదయం కలిగి ఉండటం మంచిదే కాకపోతే నేడు ఇదే ప్రధాన కేంద్రంలో కొంతమంది నాన్ ట్రైబ్స్ కు అంతకు మించిన భవనాలు ఉన్నాయి గిరిజనులకు రోడ్డుమీద ఒక్క భవనం ఉందా అది ఒక్కసారి ఆలోచించండి ఈజీ మనీ కోసం అలవాటు పడిపోయి కొంతమంది గిరిజనులే బినామీలుగా మారి గిరిజనులు హక్కులు చట్టాలు తుంగలోకి తొక్కుతున్నారనే విషయం తెలిసినా మరోవైపు ఉద్యమకారులు హక్కులు చట్టాలు కాపాడాలని పోరాటాలు చేస్తున్నారు. ముఖ్యంగా వన్ బై 70 చట్టం కాపాడుకునేందుకు మీ కేకలు తప్ప దానిని అమలు చేసే నాయకులు గానీ అధికారులు గానీ లేరు కనుక ఇప్పటికైనా కొంతమంది గిరిజనులే కన్న తల్లి లాంటి ఆదివాసుల హక్కులు చట్టాలను అమ్ముకుంటున్నారు అనేది స్పష్టంగా కనిపిస్తుంది కనుక ఇప్పటికైనా ఉద్యమకారులు మేలుకొని అక్రమ కట్టడాలు కడుతున్న వారి కంటే గిరిజన ద్రోహులు అంటే కాసులకు కక్కుర్తి పడి బినామీలుగా మారి గిరిజనులు హక్కులను చట్టాలను తాకట్టు పెడుతున్న వారిపై పోరాటాలు చేయండి, వారికి శిక్ష పడేలా చేయండి.అలాగే నాన్ ట్రైబ్స్ పూర్వం నుండి ఉంటున్నాము మేము జీవనం సాగించేందుకు మాకు ఒక ఇల్లు ఒక షాపు ఉండాలని చెప్పి అంతకు మించిన భవనాలు షాపులు నిర్మాణాలు చేపట్టి 1/ 70 చట్టం తుంగ్గ లోకి తొక్కుతున్న వారిని గుర్తించి వారి ఆస్తులు జప్తు చేసేలా ఉద్యమాలు పోరాటాలు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నూకాలమ్మ ఆలయంలో ప్రసాదం వితరణ

చోడవరం అస్త్రం ప్రతినిధి : కొత్త అమావస్య, ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ నూకాలమ్మ పండుగ సంధర్భంగా శనివారం ఆలయంలో భక్తులకు చోడవరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు.సుమారు 2000 మంది భక్తులకు ఏ.టి.సి. వి. కిరణ్, ఎం.గుప్తా ఆర్థిక సాయంతో చక్రపొంగలి ప్రసాదంగా ఇవ్వడం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి.ఎం.ఆర్. ఇంచార్జ్ సత్యవరపు శ్రీనివాస్, జెడ్.సి. కొల్లూరు మణికుమార్, క్లబ్ అధ్యక్షుడు పెన్నం రాజు, సెక్రటరీ విన్నకోట రాజేష్, ట్రెజరర్ అగ్రేపు శ్రీనివాస్ ఇమీడియట్ ఫాస్ట్ ప్రెసిడెంట్ పూసర్ల కిరణ్, వి కే ఎస్ పి ఇన్చార్జ్ బత్తుల శ్రీనివాస్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉగాది పర్వదినాన టిటిడి పంచాంగ శ్రవణ కార్యక్రమాలు



కొయ్యూరు : అస్త్రం ప్రతినిధి: తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని టిటిడి ప్రోగ్రాం అసిస్టెంట్ చల్లా సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో గల పలు ఆలయాల్లో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం చింతలపూడి పంచాయతీ సింగరాలపాడు గ్రామ రామాలయంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది సంబరాల్లో భాగంగా పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే అనకాపల్లి జిల్లా పాపయ్యపాలెం రామాలయంలోనూ, విశాఖపట్నం జిల్లా ఎంవిపి కాలనీలో గల హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యాలయంలో ఉగాది వేడుకలు పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మెగా జాబ్ మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే

కె.కోటపాడు,అస్త్రం ప్రతినిధి: నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి జాబ్ మేళాను లాంఛనంగా ప్రారంభించారు. మాడుగుల నియోజకవర్గ కే. కోటపాడు లో నిర్వహించిన జాబ్ మేళా లో 425 మంది హాజరు అవ్వగా, 175 మంది తదితర కంపెనీలకు ఎంపికయ్యారు. ఎంపిక అయినా వాళ్ళకి రాష్ట్రతెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు చేతులు మీదుగా నియామక పత్రాలను అందజేశారు. జాబ్ మేళాలో ఎంపికైన యువత ఆనందాన్ని వ్యక్తం చేస్తూ బండారు సత్యనారాయణ మూర్తికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్ మాజీ జడ్పీటీసీ పోలుపర్తి సత్యవతి, స్కిల్ దెవలప్మెంట్ అధికారులు,మండలం అధికారులు, టిడిపి కూటమి నాయకులు రొంగలి మహేష్, డోకల లక్ష్మీ నరసింహమూర్తి పూడి నారాయణమూర్తి వివిధ కంపెనీ ల హెచ్ ఆర్ లు, అయ్యన్న కాలేజీ యాజమాన్యం మండలంలోని కూటమి నాయుకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.





## వాడ వాడల తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

కొయ్యూరు అస్త్రం ప్రతినిధి: పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అదేశాల మేరకు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జి తోట దొరబాబు ఆధ్వర్యంలో సర్పంచ్ మాకాడ బాలరాజు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 43 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేడిపోయిన సత్తిబాబు యూనిట్ ఇంచార్జి కూనిశెట్టి చంద్రరావు, బూత్ ఇంచార్జ్ వజ్రపు రమణ, జిలకర్ర శ్రీను, పీసా కమిటీ కార్యదర్శి వసపరి బొజ్జీబాబు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## జీలుగు చెట్టు పడి ఇల్లు కోల్పోయిన బాధిత గిరిజన మహిళలకు ఆర్థిక సహాయం

### ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్



కొయ్యూరు అస్త్రం ప్రతినిధి : గాలి వాన బీభత్యానికి జీలుగు చెట్టు కూలి తాటాకు ఇంటిపై పడిపోవడంతో నిరుపేద గిరిజన మహిళ నిలువ నీడను కోల్పోయి దీనస్థితిలో ఉంది . దీంతో చలించిన ధార్మిక సేవా సంస్థల ప్రతినిధి డివిడి ప్రసాద్ దాతల సహకారంతో సమకూర్చిన నగదును శనివారం అందజేశారు. కొయ్యూరు మండలం కినపర్తి పంచాయతీ వలసంపేట గ్రామానికి చదల శాంతమ్మకు డివిడి ప్రసాద్ సమకూర్చిన 6వేల ఐదు వందలు నగదును గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటాకు ఇల్లు కూలి పోవడం, అదే సమయంలో తన కూతురును పురుటికి తీసుకొచ్చి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మాధ్యమాల ద్వారా తెలుసుకున్న దాతలు పై విధంగా స్పందించారన్నారు. ఈ నిరుపేద మహిళకు మరి కొంతమంది దాతలు సహాయ సహకారాలు అందించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. అలాగే వలసంపేట గ్రామస్తులు అందరూ 2వేల రూపాయలు, 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, టిడిపి నాయకులు లోత భీమరాజు, పోత్తూరు దేముడు, వైస్ సర్పంచ్ సద్దా రమణ, పీసా కమిటీ మెంబర్ దోలా రమణ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు



అనంతగిరి, అస్త్రం ప్రతినిధి : తెలుగువారి ఆత్మగౌరవం నుంచి ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవాన్ని అనంతగిరి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.అరకు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు సివేరి అబ్రహం,అనంతగిరి మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కొట్యాడ అప్పారావు, మండల టిడిపి అధ్యక్షులు అంటిపర్తి బుజ్జిబాబుల చేతులమీదుగా తెలుగుదేశం జెండా ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు అబ్రహం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త అధినేతే అన్నారు.తమ ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబుల నాయకత్వంలో నడుస్తున్నామని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీకి అరకులోయ నియోజకవర్గంలో పూర్వ వైభవం వచ్చిందన్నరు.వర్గ విభేదాలు లేకుండా టిడిపి కేడర్ అంతా ఒకే నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి శ్రమించాలన్నారు. విశాఖ మన్యం మోడల్అభివృద్ధికి ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న సేవలను అబ్రహం కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలానికి చెందిన టిడిపి ప్రియాశీల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకి జోహార్లు నేర్పించి,జెండాకు సెల్యూట్ చేశారు.ఈ కార్యక్రమంలో చిట్టం రాజ్ కుమార్,మాజీ దేదేపా మండల అధ్యక్షులు మొస్య జోగులు,మొస్య రంజిత్,తెదేపా మండల ప్రధాన కార్యదర్శి తడబారికి ఆనందరావు,కిల్లో దయానిధి,కిల్లో రాజు,పాండోయి జగన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి యాప్ తో మహిళలకు భద్రత

**స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన**

**ఎస్ ఐ .కిషోర్ బాబు**






పాముూరు, అస్త్రం ప్రతినిధి : మహిళలు ఆపద సమయాలలో రక్షణ కల్పించదానికి శక్తి యాప్ ఎంతగానోఉపయోగపడుతుందని ఎస్ ఐ టి.కిషోర్ బాబు అన్నారు .శనివారం బొట్లగూడూరు అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి కార్యకర్తలకు స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులుడాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో శక్తి యాప్ పై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ ఐ టి. కిషోర్ బాబు మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలు బాలికలు తమ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకొని మహిళలు సైతం చైతన్యం కావాలని సూచించారు. సమాజంలో మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు దాడుల నుంచి తమను తాను కాపాడుకునేందుకు ప్రభుత్వం తెచ్చిన శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం వంటిదని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలను రక్షించే క్రమంలో శక్తి యాప్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ ఫోన్ వినియోగిస్తున్న ప్రతి మహిళలకు శక్తి యాప్ పై అవగాహన కల్పించిచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమ చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఫోన్లో నిక్షిప్తం చేయించి ఆపదలో ఉన్న సమయంలో ఉపయోగించే విధంగా పోలీస్ శాఖ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కడం ఫోన్ను గట్టిగా అటు ఇటు కదపడం ద్వారా ఆపదలో ఉన్న మహిళ యొక్క లొకేషన్ సంబంధిత శక్తి కాల్ సెంటర్ కు చేరవేయబడి తదుపరి సంబంధిత పోలీస్ స్టేషన్ ద్వారా తక్షణ సహాయం అందించబడుతుందని అన్నారు. శక్తి యాప్ నేడు మహిళల చేతిలో వజ్రాయుధం అనీ చాటి చెప్పాలన్నారు.శక్తి యాప్ తో పాటు మహిళా స్వీయ రక్షణ కూడా కలిగి ఉండాలన్నారు. బాలికలు యువతులు బయటకు వెళ్లే సమయాలలో చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళల రక్షణకు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతిస్తుందని పేర్కొన్నారు. బాల్య వివాహాలపై, సైబర్ నేరాలపై, క్రికెట్ బెట్టింగ్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిడిపిఓ పి. లావణ్య, అంగన్వాడి సూపర్వైజర్ గోళ్ల .పద్మజ పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

**దేశ రాజకీయాలలో సంచలనం సృష్టించిన పార్టీ తెలుగుదేశం.**

**తెలుగు ప్రజలకు చైతన్యం చేసినది స్వర్గీయ ఎన్టీఆర్.**

**రాష్ట్ర జీసీసీ చైర్మన్ :కిడారి శ్రావణ్ కుమార్.**





పాడేరు/డుంబ్రిగూడ :అస్త్రం ప్రతినిధి: అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాలు అర్పించినా అనంతరం టీడీపీ పాడేరు ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ రాజకీయలలో తెలుగు దేశం పార్టీ స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 9 నెలలోనే ప్రజలలో రాజకీయ చైతన్యం నింపి అధికారం లో వచ్చిన ఎకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేద ప్రజల అభివృద్ధి సంక్షేమంమే ధ్యేయంగా పేద ప్రజల కోసం కిలో బియ్యం 2రూపాయలకే అందిస్తూ వృద్ధులు వితంతులకు పింఛను పథకం మొదలు పెట్టిందే కాకుండా ఆదివాసి ప్రజలు కు 275 జీవో నెంబర్ 3 ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగ ఉపాధ్యాయ పోస్టులు అంట్రైన్డ్ డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టులతో పాటు అన్ని శాఖలతో పోస్టులు భర్తీ చేసే విధంగా ఐటిడిఎ లు ఏర్పాటు చేయడం మండల స్థాయి లో ఆసుపత్రులు ఏర్పాటు చేయడం పీవీటీజీ కులాలను గుర్తించి ట్రైకార్ ద్వారా లోన్లు మహిళలకు ప్రత్యేక డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ అవకాశాలు కల్పించి జీవివికే ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసే ఘనత టీడీపీ దే గురుకులం స్కూల్ కాలేజ్ లు అరకు పాడేరు చింతపల్లి డిగ్రీ కళాశాలు మారుమూల గ్రామాలలో రోడ్లు విద్యుత్ మంచి నీరు కల్పించిన ఘనత టీడీపీ ది అని మహిళా అభివృద్ధి కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివృద్ధి కి కృషి చేసిన ఘనత తెలుగు దేశం పార్టీ ది అని అరకు కాఫీ ని ప్రపంచ స్థాయి లో గుర్తింపు తీసుకెళ్లి రైతుల ఆర్థిక అభివృద్ధి కృషి చేస్తున్నామని గిరిజన ప్రాంత అభివృద్ధి సంక్షేమం తెలుగు దేశం పార్టీ తోనే సాధ్యం అని భవిష్యత్తులో ట్రైకార్ ద్వారా రుణాలు ఇచ్చి నిరుద్యగులకు ఆదుకుంటాం అని త్వరలో మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు తీపి కబుర్లు అందుతుంది అని పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందు అడుగు నడుస్తుంది అని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఎంపీపీ రమణ మూర్తి సీనియర్ నాయకులు బొర్రా నాగరాజు విజయరాణి బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు దారేల సర్పంచ్ పాండు రంగ స్వామి అందిబ సర్పంచ్ సత్యనారాయణ శోభకోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు లైసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ కిందంగి సర్పంచ్ విశ్వనాథం రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజేషన్ కార్యదర్శి సాయిరాం టీడీపీ మహిళా నాయకులు గబ్బద శాంతి కుమారి కూడా వెంకట కుమారి టీడీపీ నాయకులు జగదీష్ జ్యోతి కిరణ్ త్రినాథ్ మురళి మాజీ సర్పంచ్ వెంకటరావు ముంచింగి పుట్టు మండల ప్రధాన కార్యదర్శి జగత్ గుత్తులపుట్టు సర్పంచ్ బాబూరావు పడాల మాజీ సర్పంచ్ వాసుదేవ్ నూకరాజు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో వీ వీ ఎకనామిక్స్" పై అతిధిఉపన్యాసం



చోడవరం అస్త్రం ప్రతినిధి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ ఆధ్వర్యంలో శనివారం "మ్యాథమెటికల్ ఎకనామిక్స్ " పై బి ఏ రెండవ సెమిస్టర్ విద్యార్థులకు అతిథి ఉపన్యాస అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఐ వి వి సత్యవతి , ఎకనామిక్స్ హెచ్ వో డి డాక్టర్ రాధాకృష్ణ సమక్షంలో గాయత్రీ విద్యా పరిషత్ విశాఖపట్నం యూజీ పీజీ ఉపన్యాసకులు డాక్టర్ ఎం సన్యాసిరావు ద్వారా ప్రారంభించారు . ఈ అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఏ విద్యార్థులకు స్టాటిస్టిక్స్ అంశాన్ని బోధించడం చాలా అదృష్టమని, మ్యాథమెటికల్ ఎకనామిక్స్ వల్ల అనేక రకమైనటువంటి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు ఈ అంశం పైన పూర్తి అవగాహన ఆసక్తి కలిగి ఉన్న ఎడల బిఏ విద్యార్థులు ఉన్నత స్థానానికి వెళ్లడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఎకనామిక్స్ మ్యాథమెటికల్ ప్రిన్సిపల్స్ పై విద్యార్థులకు అవగాహన కలిగించి వారి నుండి ప్రశ్నలు-సమాధానములు రాబట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ సన్యాసిరావు ని కళాశాల ప్రిన్సిపాల్ ,హెచ్ ఓ డి ఎకనామిక్స్ రాధాకృష్ణ, విద్యార్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి.అప్పల్ నాయుడు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డి.మాల్యాద్రి , బి పిచ్చమ్మ ,డాక్టర్ మల్లిబాబు, సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి , డాక్టర్ కృష్ణారావు ,డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ జ్యోతి,సీనియర్ అధ్యాపకులు ఎస్ఎం రఫీద్దీన్,రామలక్ష్మి, సరస్వతి,కోమల , బోటనీ తాతారావు, కెమిస్ట్రీ సంతోష్ , కంప్యూటర్ గణేష్,ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన వైస్ ఎంపీపీ శరగడం లక్ష్మిని అభినందించిన అమర్నాథ్



చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరం మండల పరిషత్తు కార్యాలయంలో జరిపిన వైస్ ఎంపీపీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన అంబేరుపురం ఎంపీటీసీ శరగడం లక్ష్మీ శ్రీనివాసరావు మాజీ మంత్రి, చోడవరం అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ గుడివాడ అమర్నాథ్ అభినందించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో శనివారం జరిపిన ముఖ్య నేతల సమావేశంలో మాజీ మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ 9 నెలల కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలు విసిగిపోయారన్నారు. ప్రభుత్వ పథకాలు అన్ని గతంలో కంటే మెండుగా ఇస్తామని, సూపర్ సిక్స్ పథకాలని, ఒక్కసారి అవకాశం ఇవ్వమంటూ నమ్మబలికిన సీఎం చంద్రబాబు ప్రజల్ని మరోసారి మోసం చేశారని తెలియజేశారు. భవిష్యత్తులో ఎన్నడు నమ్మని అబద్ధాలు ఆడటం సీఎం చంద్రబాబు కే సాధ్యమైందని తెలిపారు. చోడవరం మండల పరిషత్ కు వైస్ ఎంపీపీగా వైసిపి అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు వైసీపీ నేతలు దొడ్డి వెంకటరావు డివిఆర్ ఓరుగంటి నెహ్రూ బాబు పాల్గొన్నారు.

## తెలియ కుండా కొనినా అమ్మినా చర్యలు

హనుమంతుని పాడు అస్త్రం ప్రతినిధి : తమ స్థిరాస్తి తమకు తెలియకుండా కొన్ని నా అమ్మిన చట్టపరంగా చర్యలు తప్పుగా అని హక్కుదారుడు కాటినేని పాపయ్య తెలిపారు. హనుమంతుని పాడు మండలం, హనుమంతుని పాడు గ్రామంలో ఎల్ పి నంబర్: 239, సర్వేనెంబర్ : 96, ఇంటి నెంబర్ : 1-94, అనే ఇల్లు కాటినేని తిరుపతయ్య కుమారుడు పాపయ్య కు చెందినదని. ఈ ఇల్లును కాటినేని పాపయ్య కు తెలియకుండా కొనడం గాని అమ్మడం గాని చేయరాదని.అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని. కాటినేని పాపయ్య ఓ ప్రకటనలో తెలిపారు.

# స్నేహాన్ని చాటుకున్న యువత

**మరణించిన స్నేహితుడకు ఘనంగా జన్మదిన వేడుకలు**

**మెగా అన్నసంతర్పణ కార్యక్రమం.**



అనంతగిరి, అస్త్రం ప్రతినిధి: చిలకలగెడ్డ పంచాయతీలో యూత్ కమిటీ సభ్యులు గిరిజన ప్రాంతంలో ఎన్నడూ లేని విధంగా మానవత్వం చాటుకున్నారు.తన ప్రాణ స్నేహితుడు అయిన నెలివాడ, శంకర్ అనే కుర్రాడు గత కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురై మరణించరు.ఇంకా మా హృదయాల్లో బ్రతికే ఉన్నాడు అంటూ శ్రద్ధాంజలి రోజున తనకు ఇష్టమైన వాలీబాల్ ఆటను గుర్తుతెచ్చుకొని చిలకలగడ్డ గ్రామంలో వారి స్నేహితులు అలాగే యూత్ కమిటీ కుర్రాళ్ళు ఈరోజు మెగా వాలీబాల్ టోర్నీ నిర్వహించారు. ఎన్నటికి మా నుండే దూరం కాలేవు నేస్తమా అంటూ నీకు ఇష్టమైన ఆటను ప్రతి ఏటా నిర్వహిస్తూ నిన్ను గుర్తు చేసుకుంటామ అంటు వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు అలాగే క్రీడాకారులకు బహుమతులు అందజేస్తూ తన స్నేహితుడు శ్రద్ధాంజలి గుర్తుగా అన్నసంతర్పణ నిర్వహించారు.యూత్ కమిటీ కుర్రాళ్ళు వారి స్నేహితులు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడంతో గ్రామంలో ఉన్నటువంటి గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో చేపల, అశోక్ కుమార్, మరిపల్లి జానకిరామ్, కొర్లపు శంకర్రావు, కాకర, అశోక్ కుమార్ గుమ్మడి, మహేంద్ర కొర్ర,ప్రభాకర్,బురగ బోయిన,చంటి,గెమ్మెల, సతీష్,గ్రామ పెద్దలు కమిటి కుర్రలు పాల్గొన్నారు.

## వాడ వాడలా కొత్తఆమావాస్య వేడుకలు

చీడికాడ అస్త్రం ప్రతినిధి : వాడ వాడలా కొత్త అమావాస్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. హిందువులకు ఎంతో ప్రాధాన్యత్య కల్పించే కొత్త అమావాస్య పండుగ సందర్భంగా గ్రామ గ్రామాన నూకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చీడికాడ మండల కేంద్రంలో దోకల వారి కుటుంబీకులు నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో వేకువ నుండే పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో వేకువనుండి పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దోఖల వారి కుటుంబీకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయగా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం గ్రామంలోని పురవీధుల్లో అమ్మవారి ఘటాలను ఊరేగించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు.

## చోడవరంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చోడవరం అస్త్రం ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం చోడవరం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డేటి గంగాధర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కే మచ్చిరాజు, చోడవరం పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, పార్టీ నాయకులు గూనురు పెద్ద అచ్చిబాబు, గూనూరు సురేష్ , తానవరపు శ్రీనివాస్,ఈర్లి శ్రీను, బొబ్బిలి ప్రసాద్, మళ్లీ బాబు, సత్తిబాబు, పార్థు,గొర్లి కృష్ణవేణి, సకురు కోటి నాయకులు పాల్గొన్నారు.



సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం 30 -3-2025

# అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : నకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం తప్పనిసరి అని అధికారులకు సూచించారు.పెండింగ్ లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను సమీక్షించి, వాటి పురోగతిని విశ్లేషించారు. అదేవిదంగా 2020 కన్నా ముందు ఉన్న పాత కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.అదేవిధంగా బొజ్జన్న కొండ రూట్ లో వాహనాలు క్రమబద్ధీకరణకు, వాహనాల నియంత్రణకు సిబ్బందిని నియమించాలని సూచించారు. మైన్స్, విజిలెన్స్ అధికారులుతో తరచూ క్వారీ లను, క్రషర్ లను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, స్టేషన్లోని సీసీ టీవీ కెమెరాలు పర్యవేక్షించి పూర్తిగా పనిచేసేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, రోడ్డు ప్రమాదాలు, నేరాలకు ఆస్కారం ఉన్న ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించి, తమ స్వంత ప్రాంగణాల్లో సీసీటీవీ కెమెరాలు అమర్చుకునేలా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు.అనుమతిలేని బహిరంగ మద్యం సేవనాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడిపే వ్యక్తులపై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రౌడీ షీటర్లు, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులను కౌన్సిలింగ్ చేయడంతో పాటు, వారి ప్రవర్తనపై నిరంతరం నిఘా పెట్టాలని సూచించారు.దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి, పగలు గస్తీలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం, పోలీస్ స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై,



వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు స్థానిక పోలీసులతో కలిసి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సైబర్ క్రైమ్స్, మహిళా హక్కులు, పోక్సో యాక్ట్, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, రోడ్డు భద్రత నియమాలు వంటి అంశాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.అశోక్ కుమార్, ఎస్సై జి.రవికుమార్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 43 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో కలిసి కార్యాలయం లో ముందుగా శాసనసభ్యులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీకి సేవలు అందించిన సీనియర్ నాయకులకు సన్మానించారు. కొవ్వూరు పట్టణంలో బస్టాండ్ విజాయ విహార్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసే నివాళి అర్పించారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి టిడిపి ఆవిర్భావకర్త నందమూరి తారక రామారావు పార్టీ పెట్టి తక్కువ కాలంలోనే ప్రభుత్వాని ఏర్పాటు చేశారని ఆ ఘనత నందమూరి తారక రామారావు కి సొంతమన్నారు. కిలో రెండు రూపాయలు బియ్యం పథకం పెన్షన్, పేదలకు ఇల్లు కట్టించే పథకాలు రైతులకు సబ్సిడీలు మహిళలకు రిజర్వేషన్ ఆస్తిలో సమాన హక్కు కల్పించారని ఇలాంటి అనేక పథకాలను నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరి, మద్దిపట్ల శివరామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ కుమార్, చాగల్లు మండల పార్టీ అధ్యక్షులు నాదెళ్ల శ్రీరామ్ మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాడ వాడలా ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ నూకాలమ్మ తల్లి వేడుకలు

చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరం పట్టణం దుడ్డ వీధిలో వేంచేసి ఉన్న ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ నూకాలమ్మ తల్లి కొత్త అమావాస్య జాతర, ఉత్సవ వేడుకలు శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుండి అమ్మవారికి శ్రీ సూక్త పూర్వకముగా పసుపు కుంకుమ, పంచామృతములతో అభిషేకములు శాస్త్రోక్తముగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖుల్లో స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, సీనియర్ సివిల్ జడ్జి తదితరులు ఉన్నారు. పూర్వీకుల కాలం నుండి దియ్యా వంశీకులు చేతులు మీదుగా అమ్మవారు పండుగ, ఉత్సవాలు నిర్వహించడం ఇక్కడి సాంప్రదాయం. చోడవరం చుట్టుపక్కల 40 కు పైగా గ్రామాల నుండి భక్తులు విచ్చేసి నూకాలమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడం అలనాటి సాంప్రదాయం. అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆలయ నిర్వహకులు స్వర్గీయ దియ్యా నారాయణ స్వామి కుమారుడు వర్మ తెలిపారు. మండలంలోని దామునాపల్లి, లక్కవరం తదితర గ్రామాల్లో నూకాల అమ్మవారి కొత్త అమావస్య పండుగను ఘనంగా నిర్వహించారు.

# గ్రామ వాలంటరీ వ్యవస్థ లేక అవస్థలు

**20 కిలోమీటర్లు ప్రయాణించి ఈకేవైసీ కోసం ఆరాటం.**

**రంగబయలు పంచాయతీ రేషన్ లబ్ధిదారుల పరిస్థితి.**

**గ్రామ వాలంటరీ యూనియన్ మండల అధ్యక్షుడు గొల్లోరి దేవా.**

ముంచంగిపుట్టు, అస్త్రం ప్రతినిధి : మండలంలో గల మారుమూల రంగబాయలు పంచాయితీ రేషన్ లబ్ధిదారులు ఈ కేవైసీ కోసం సుమారు 20 కిలోమీటర్లు ప్రయాణించి వనగుమ్మ పంచాయతీ కేంద్రంలో వచ్చి తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని, వాలంటరీ వ్యవస్థ ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని గ్రామ వాలంటీర్ల యూనియన్ మండల అధ్యక్షుడు గొల్లోరి దేవా అన్నారు. ఈ సందర్భంగా శనివారం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హాయంలో వాలంటరీ వ్యవస్థను ప్రక్కన పెట్టడంతో ప్రజలు ప్రభుత్వ పథకాలు పొందటంలో తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఈకేవైసీ, వివిధ సర్టిఫికెట్ ల కొరకు మండల కేంద్రాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రంగబయలు పంచాయతీ మట్టిగూడ, కోసం పుట్టు, జోడిగుమ్మ తదితర గ్రామాల నుండి వచ్చిన ప్రజలు వాలంటరీ వ్యవస్థ ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని, 20 కిలోమీటర్లు ప్రయాణించి వచ్చిన తమ పనులు జరగలేదని రేషన్ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వాలంటరీ వ్యవస్థ కొనసాగించాలన్నారు.



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పదివేల రూపాయల వేతనాలతో గ్రామ, వార్డు వాలంటీర్లను కొనసాగిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## దొమ్మేరులో న్యాయ విజ్ఞాన సదస్సు

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : జిల్లా న్యాయ అధికార సంస్థల ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీసెస్ కమిటి కొవ్వూరు వారి ఆధ్వర్యంలో లో దొమ్మేరు సచివాలయం లో పోక్సో చట్టం పై న్యా య అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ కార్య క్రమనికి ముఖ్య అథితిగా సంస్థ చైర్మన్ మరియు 9వ అదనపు జిల్లా జడ్జి ఎం అనురాధ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూపోక్సో చట్టం పై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలన్నారు .బాలల కు మంచి చెడు స్పర్శ ల పై అవగాహనా కల్పించలన్నారు .చిన్నారులకు వారి ప్రాథమిక హక్కు ల కు భంగం కలిగంచ కుండా పోక్సో చట్టం తీసుకు వచిందన్నారు .చిన్నారుల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినట్టయితే వెంటనే తల్లికి గని దగ్గరలోని పోలీస్ స్టేషన్ వద్ద గని పిర్యాదు చేయాలనీ ఆమె సూచించారు .ఇటివాల పోక్సో చట్టం క్రింద నమోదయిన కేసు ల లో చాల వరుకు దగ్గరరక్త సంధికులే ఈ అఘాయిత్య లకి పాల్పడినట్లు తేలిసింది అన్నారు. తల్లి తండ్రులే తమ పిల్ల లకు ఎవరి తో ఏవిధంగా ప్రవర్తించాలో చెప్పాలన్నారు. లైంగిక నేరా ల నుండి పిల్లల ను రక్షిం చే చట్టం అని అన్నారు .ఈ కార్య క్రం లో న్యా య వాదులు కే.రాఘవులు .వై.చలపతి .వై.ప్రకాష్ .వి నంద .పి హరీష్ .డి .రవి కుమార్ . సిహెచ్ శ్రీనివాస్ పి ఎల్ వి.నంద కుమార్. డి .వెంకట రాజు ఐసిడిసి సిడిపిఓ డి మమ్మీ ఐ సి డి సి సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## జవహర్ ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భావ వేడుకలు



కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : మాజీ మంత్రి వర్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కె.ఎస్ జవహర్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం పార్లమెంట్ కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించరు. ముందుగా కె ఎస్ జవహర్ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించి అనంతరం పార్టీ జెండాను ఎగరవేసి కేక్ కట్ చేశారు. అనంతరం జవహర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి టిడిపి ఆవిర్భావ కర్త నందమూరి తారక రామారావు పార్టీ పెట్టిన తక్కువ కాలంలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఆ ఘనత నందమూరి తారక రామారావు కి సొంతమన్నారు కిలో రెండు రూపాయల బియ్యం పథకం పేదలకు ఇల్లు కట్టించి ఇవ్వడం పెన్షన్, మహిళలకు రిజర్వేషన్ ఆస్తిలో సమాన వాట హక్కు, ఇలా అనేక పథకాలను నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టారన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఆశిష్ లాల్ , రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వహక కార్యదర్శి పసలపూడి సుభాష్ చంద్రబోస్ పార్లమెంట్ అధికార ప్రతినిధి బూరుగుపల్లి వీర రాఘవులు , మాజీ ఎ.ఎమ్.సి చైర్మన్ వేగి సత్యనారాయణ (చిన్న) జిల్లా వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రసాద్ పార్లమెంట్ తెలుగు రైతు కార్య నిర్వహక కార్యదర్శి పి.వి.వి భద్రం చాగల్లు మండల టిడిపి నాయకులు రకారావు , కొప్పాక నరసయ్య , గెల్లా పాపారావు , వేములపల్లి శ్రీనివాస్ , కె. సుబ్బారావు , కొడవటి రాయుడు , పకీర్, సుబ్బారావు , గోపిన సందీప్ , యనమదల రామకృష్ణ , చావా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చిన్నారులకు ప్రత్యేక చికిత్సకై ఆసుపత్రికి తరలింపు

ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయితి, లో చిన్నారులకు ప్రత్యేక చికిత్సకాయి మంచినీపుత్ర ఆసుపత్రికి తరలించారు.డిఐఓ డాక్టర్ ఎం.కిరణ్ కుమార్,లబ్బురు పీహెచ్సీ డాక్టర్ శ్యామ్,సర్పంచ్ కొర్రా.త్రినాథ్ ఆధ్వర్యంలో లక్ష్మీపురం పంచాయితీ పరిది కర్లపొదొర్,సుత్తి గూడ గ్రామాలలో జ్వరం,దగ్గులతో బాధపడుతున్న 17 మంది చిన్నారులను ముంచంగిపుట్టు హాస్పిటల్లో చికిత్స నిమిత్తం హాస్పిటల్ అంబులెన్స్,108 సహకారంతో తరలించారు.ఈ సందర్భంగా డిఐఓ డాక్టర్ ఎం.కిరణ్ కుమార్ గ్రామస్థులతో మాట్లాడుతూ ఎటువంటి అనారోగ్య సమస్య వచ్చిన వెంటనే ప్రభుత్వ హాస్పిటల్లో చేరాలని,చిన్న పిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలనీ,దీనికి తల్లి తండ్రులు బాధ్యతగా ఉండాలని కోరారు,మీ పిల్లలకు ప్రత్యేక చికిత్స అందిస్తామని భరోసా ఇచ్చారు,డాక్టర్ శ్యామ్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ,ఏ ఆరోగ్య సమస్య వచ్చిన వైద్య సిబ్బందిని సంప్రదించాలని,వివిధ విషయాల పై సూచనలు సలహాలు అందజేశారు. ఇందులో వైద్య సిబ్బంది భూపతి రాజు,రాజారావు,జానకి,పర్సురామ్,ఆశ వర్కర్లు వి. పన్నో,డొమిని పాల్గొన్నారు,

